


నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక




ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 192, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 గురువారం - 03 - అక్టోబర్ - 2024 , వెల రూ.2/-

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం..
## మొస్సాద్ సమీపంలో భారీ గుంత..!

ఇజ్రాయెల్ లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది.



ఇజ్రాయెల్ లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి.గత రాత్రి వందలకొద్దీ మిగతా 2లో

## అది చిన్నపిల్లల కొట్లాట

ఇరాన్- ఇజ్రాయెల్‌ల యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ మంగళవారం రాత్రి భీకర దాడులు చేసింది.



ఇరాన్- ఇజ్రాయెల్‌ల యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ మంగళవారం రాత్రి భీకర దాడులు చేసింది. ఈనేపథ్యంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ దాడులు ఇద్దరు చిన్నపిల్లల మధ్య కొట్లాటలా ఉందని అభివర్ణించారు.అలాగే మధ్యప్రాచ్యంలో జరిగే సంఘటనలపై యూఎస్ మరింత లోతుగా జోక్యం చేసుకుంటుందని వెల్లడించారు. మిగతా 2లో

## ఎంఎస్‌ఎంఈ
## పాలసీలో బీసీలకు సబ్సిడీలు



- మార్పుచేర్పులకు మంత్రి పొన్నం మేథోమధన సదస్సు
- ఇతర వర్గాలకు ఇచ్చినట్లే బీసీలకూ ప్రయోజనాలు కల్పించాలని సూచనలు
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎంఎస్‌ఎంఈ - 2024 పాల సీలో ఇతర వర్గాలకు ఇ చ్చిన మాదిరిగా బీసీల కూ ప్రయోజనాలు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ విజ్ఞప్తి చేసింది.

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎంఎస్‌ఎంఈ- 2024 పాల సీలో ఇతర వర్గాలకు ఇ చ్చిన మాదిరిగా బీసీల కూ ప్రయోజనాలు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో మంగళవారం సెక్రటేరియట్ మిగతా 2లో

## అవధూత దత్తపీఠంలో దత్తమండపం
## ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి

అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్ష

ఇదే ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా అయ్యే అవకాశం వచ్చిందన్న సీఎం

ఈ క్షేత్రం ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్ష



హైదరాబాద్: హైదరాబాద్‌లోని దుండిగల్‌లో గల అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గతంలో ఇదే ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించానని, ఇక్కడి నుంచే తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యే అవకాశం వచ్చిందన్నారు. ఈ ఆశ్రమం బాగా అభివృద్ధి చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. మైసూర్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమం దుండిగల్‌లో జరిపించడం స్వామివారు తీసుకున్న గొప్ప నిర్ణయమన్నారు. ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## గాంధీజీ జయంతి సందర్భంగా
## మంత్రి లోకేష్ నివాళి



- మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ బాపూజీకి ఘనంగా నివాళులర్పిస్తూ ఎక్స్ వేదికగా వ్యాఖ్యలు చేశారు.
- సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళులర్పించారు.

అమరావతి: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ బాపూజీకి ఘనంగా నివాళులర్పిస్తూ ఎక్స్ వేదికగా వ్యాఖ్యలు చేశారు. సత్యం, అహింస ఆయుధాలుగా భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన మిగతా 2లో

## పరిపాలన కుప్పకూల్చి..
## దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు

నాలుగు నెలల్లోనే చంద్రబాబు సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని.. బాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో కూడా ఉన్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

బుధవారం ఆయన పార్టీ అనుబంధ విభాగాల నేతలతో సమావేశమయ్యారు.

రానున్న రోజుల్లో పార్టీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.



తాడేపల్లి: నాలుగు నెలల్లోనే చంద్రబాబు సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని.. బాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో కూడా ఉన్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన పార్టీ అనుబంధ విభాగాల నేతలతో సమావేశమయ్యారు. రానున్న రోజుల్లో పార్టీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో

## తిరుమల లడ్డూపై
## రాజకీయం వద్దు




- విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుట ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నిరసన
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విశాఖ స్టీల్ ప్లాంట్ ఎదుట నిరసనకు దిగారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లో తొలగించిన 4200 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకొని ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.

## మహాత్ముడికి నివాళులర్పించిన
## రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ

చీపురుపట్టిన ప్రధాని..
పాఠశాల విద్యార్థులతో కలిసి మోదీ స్వచ్ఛభారత్

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళు లర్పించారు.

బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు.





ఢిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆయనకు నివాళు లర్పించారు.బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం మిగతా 2లో

## అధిక వడ్డీలు వసూలు
## చేస్తే క్రిమినల్ కేసులు




- కాల్ మనీ వేధింపులపై కఠిన చర్యలు
- వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హోంమంత్రి అనిత హెచ్చరించారు.
- ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు.

అమరావతి: వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో

# ముదురుతున్న వివాదం..

## కొండా సురేఖకు లీగల్ నోటీసులు పంపిన కేటీఆర్

హీరోయిన్లను ఉద్దేశిస్తూ కేటీఆర్ పై కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు

తన గౌరవానికి భంగం కలిగించేలా సురేఖ అబద్ధాలు మాట్లాడారన్న కేటీఆర్

క్షమాపణ చెప్పకపోతే పరువునష్టం దావా వేస్తానని హెచ్చరిక



హైదరాబాద్: హీరోయిన్లను ఉద్దేశిస్తూ తనపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనకు ఏ మాత్రం సంబంధం లేని ఫోన్ ట్యాపింగ్ తో పాటు, ఇతర అంశాలపై కొండా సురేఖ అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన గౌరవానికి భంగం కలిగించేలా తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. సాక్ష్యాలు లేకుండా అసత్యాలు మాట్లాడారని దుయ్యబట్టారు. గతంలో కూడా తన గురించి ఆమె ఇష్టం వచ్చినట్టు మాట్లాడారని... ఆ వ్యాఖ్యలపై ఏప్రిల్ లో నోటీసులు పంపించానని కేటీఆర్ చెప్పారు. చట్ట పరంగా తాను స్పందించకుంటే... ఆమె చేసిన వ్యాఖ్యలు నిజమని ప్రజలు భావించే ప్రమాదం ఉందని అన్నారు. తనకు కొండా సురేఖ క్షమాపణలు చెప్పాలని... లేకపోతే పరువునష్టం దావాతో పాటు క్రిమినల్ కేసులు వేస్తానని హెచ్చరించారు. కేటీఆర్ వల్ల కొందరు హీరోయిన్లు ఇబ్బంది పడ్డారని... కొందరు త్వరగా పెళ్లి చేసుకుని, ఇండస్ట్రీ నుంచి తప్పుకున్నారని కొండా సురేఖ అన్నారు. నాగార్జున కుటుంబంలో చోటుచేసుకున్న పరిణామాలకు... సమంత, నాగచైతన్య విడిపోవడానికి కూడా కేటీఆరే కారణమని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు.

## బావ కళ్లలో ఆనందం కాదు..
## భక్తుల కళ్లల్లో ఆనందం చూడు



- బావ కళ్లలో ఆనందం కాదు.. భక్తుల కళ్లలో ఆనందం చూడాలంటూ ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి ని ఉద్దేశించి మాజీ మంత్రి రోజా హాట్ కామెంట్స్ చేశారు.
- కూటమి ప్రభుత్వంపై ఆమె మరోసారి ఫైర్ అయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వ్యాఖ్యలను కూడా పురందేశ్వరి తప్పుదోవ పట్టించారని ఆరోపించారు.

బావ కళ్లలో ఆనందం కాదు.. భక్తుల కళ్లలో ఆనందం చూడాలంటూ ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి ని ఉద్దేశించి మాజీ మంత్రి రోజా హాట్ కామెంట్స్ చేశారు.ఇవాళ ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై ఆమె మరోసారి ఫైర్ అయ్యారు. మిగతా 2లో

## అత్తాపూర్ డివిజన్ లోని తేజస్వినగర్ కాలనీ రోడ్లు డ్రైనేజి అద్వానం రాచూరి



రాజేంద్రనగర్ ప్రతినిధి(**నేటి శుభోదయ**): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ పరిధిలో గల తేజస్విని కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ రోడ్డు వ్యవస్థ అద్వానంగా మారిందని రాచూరి రాజశేఖర్ బీజేపీ అధికార ప్రతినిధి సరోపించారు.కాలనీలో రోడ్లు మాన్హోల్ డ్రేనేజ్ లు అధ్వాన్నంగా మారినాయి సంబతిత అధికారుల ఏ ఈ నరసింహ మూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ రాజు ల దృష్టికి సమస్యను అక్కడికి తీసుకెళ్ళి చూయించినప్పటికి నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్ లు రావడం లేదు. పని చేయడం లేదు అని అంటున్నారు.ఎమోరీ చర్చ్ ముందు డ్రేనేజి దిగపడి పెద్ద గొయ్యి ఏర్పడింది అక్కడ వర్షం వస్తే చెరువు తలపించే నీరు ఆగుతుంది వచ్చే పోయే వాహనదారులు పాదచారులు అందులో పడి తీవ్ర గాయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చేతనైతే అధికారులు ఇప్పటికైనా అధికారులు స్పందించి తేజశ్వేని కాలనిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని రాచూరి డిమాండ్ చేసారు.

## గాంధీ జయంతి సందర్బంగా ఘననివాళులు



రాజేంద్రనగర్ ప్రతినిధి (**నేటి శుభోదయ**): అత్తాపూర్ డివిజన్ లోని లాల లజపత్ రాయ్ శక్తి కేంద్రం లో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ ఆధ్వర్యం లో గాంధీ జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్ సంతోష్ కోలేకర్ రంధీర్ సింగ్, రామమూర్తి, సంతోష్ వర్మ, సుందర్, రఘునందన్, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛతా హి సేవ 2024




గండిపేట ప్రతినిధి (**నేటి శుభోదయ**): స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా స్వభావ్ స్వచ్ఛతా, సంస్కార్ స్వచ్ఛతా అనే టీమ్ తో ఈరోజు ఉదయం బైరాగిగూడ నుంచి నార్సింగి రోడ్ లో మాస్ క్లీనింగ్ డ్రైవ్ లో పాల్గొన్న కమీషనర్ బి.శరత్ చంద్ర సుమారు 150 మందితో రోడ్డుకు ఇరువైపులా క్లీనింగ్ చేయించారు .ఉదయం 10 గంటలకు నగరపాలక సంస్థ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ కి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం మేయర్ లిమద్దెల లతాప్రేమ్ గౌడ్, శానిటేషన్ విభాగంలో ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం రాము,మేనేజర్ మంజులత, డిప్యూటీ ఈ ఈ జి. యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, జే ఏ ఓ స్వాతి, ఆర్ ఐ శివ శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్,సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు,శానిటరీ జవాన్లు యాదగిరి, నరేందర్,మల్లేష్, రామాంజులు,రాము, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఎన్సీపీ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(**నేటి శుభోదయ**): గోదావరిఖని పట్టణంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ఎన్సీపీ పార్టీ యువజన నాయకులు మొలుగూరి మహేష్ ఆధ్వర్యంలో భారత జాతిపిత మహాత్మా గాంధీ మరియు భారతదేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి, లాల్ బహదూర్ శాస్త్రి ల చిత్రపటానికి పూల మాలలు వేసి, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వారు చేసిన సేవలను స్మరించు కున్నారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ భారత దేశ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రజలందరూ అహింసా మార్గంలో నడవాలని, భారత దేశ మొదటి రైల్వే శాఖ మతమంత్రి , మాజీ భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నినాదం జైజవాన్ జైకిసాన్ అనేది ఇప్పటికి మనందరం పాటించాలని, రామగుండం కార్పొరేషన్ ఏరియాలో భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి, భవిష్యత్తు తరాలకు వారు చేసిన త్యాగాలు, వారి పోరాటాలు తెలిసే అవకాశం ఉంటుందని , రామగుండం నగర మేయర్, కమీషనర్ లకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పక్షాన జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, యువజన నాయకులు మొలుగూరి మహేష్, విద్యార్థి నాయకులు నాగుల శివకుమార్, కుమ్మరి నాగార్జున, పొడిషెట్టి మణిదీప్, సదానందం గౌడ్, భాస్కర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం పేటలో గాంధీ జయంతి వేడుకలు

### పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (**నేటి శుభోదయ**): రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం లో గాంధీజీ చిత్రపటానికి పూల తో ఘనంగా నివాళులు అర్పించిన మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ అట్టే తిరుపతి రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు చింతల శ్రీనివాస రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మెండే వేణుగోపాల్, సుప్రియ, కన్నూరి రాజయ్య, ఎలువాకా నీలా, రేగళ్ల సాయి, మడిపెల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఘనంగా మహత్మ గాంధీ జయంతి వేడుకలు...

### కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు - అయిలి ప్రసాద్....



పెద్దపల్లి, మంథని(**నేటి శుభోదయ**): మంథని పట్టణంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి




ప్రసాద్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో గల మహత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు అయిలి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ,ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నల శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్,మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ తదితరులు మాట్లాడుతూ గాంధీజీ పూర్తి పేరు మోహన్ దాస్ కరమ్చంద్ గాంధీ. ఆయన 1869 అక్టోబర్ 2వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని పోర్ బందర్లో జన్మించారు. బ్రిటిష్ వారు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో భారతదేశానికి వ్యాపారానికి వచ్చి ఈ దేశాన్ని అస్థగతం చేసుకొని బానిసలుగా చేసి వారిపై అగైత్యాలను దాడులు చేసేవారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వారు ఎన్నో స్వతంత్ర పోరాటాలు చేసారని కొనియాడారు.



దేశ స్వాతంత్రం కోసం ఉప్పు సత్యాగ్రహ దీక్షలు సహాయ నిరాకరణ ఉద్యమాన్ని చేపట్టి దేశ ప్రజలందరిని ఏకతాటికి తీసుకువచ్చి ఈ దేశం నుండి బ్రిటిష్ మూకల్ని తరిమి కొట్టడంలో ముఖ్యపాత్ర వహించిన వ్యక్తి మహాత్మా గాంధీ జీ అని అన్నారు. అహింస ద్వారా ప్రపంచం శాంతి కోసం గాంధీ మహాత్ముడు ఎంతగానో కృషి చేశారు. మహాత్మా గాంధీ గ్రామ స్వరాజ్యం కోసం ఎంతగానో కలలుకన్నారు. ఆయన కలలను 73 ,74 సవరణల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్వరాజ్యాన్ని సహకారం చేసింది. మా ప్రియతమ నాయకులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు శాంతిని నెలకొల్పడానికి కృషి చేస్తా ఉన్నారు. గాంధీ గారి ఆశయ సాధనలో ముందుకు నడిపిస్తున్నారు.మంథని అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా ఉన్నారు. గాంధీజీ నిరాడంబరుడు, వృత్తి విద్యలను ప్రోత్సహించాడు. సత్యం, అహింస,శాంతి ఉత్తమ మార్గాలని దృఢంగా నమ్మి ఆచరించిన మహనీయుడు గాంధీజీ జాతిపితగా, మహాత్ముడిగా శాశ్వతంగా భారతీయుల హృదయాల్లో నిలిచే ఉంటారని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల, మున్సిపల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శం

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### గాంధీ ఆదర్శాలను భావితరాలకు అందించాలి

### గాంధీ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(**నేటి శుభోదయ**): మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జీవనం గురించి మనం చిన్నప్పటి నుంచి చదువుతున్నామని అన్నారు. నేటి సమాజంలో మనందరం తొందరగా ఫలితాలు రావాలని ఆశిస్తున్నామని , గాంధీ జీవితంలో ఎప్పుడు షార్ట్ కట్స్ వెతుక్కోలేదని, న్యాయబద్ధంగా ఓపికతో పోరాడుతూ అనేక విజయాలు సాధించారని అన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా జరిగిన క్విట్ ఇండియా, విదేశీ వస్త్రాల బహిష్కరణ మొదలగు ఉద్యమాలు ఒక్కరోజులో వచ్చినవి కావని, గాంధీ మహనీయులు ప్రతి రోజూ నమ్మిన సిద్ధాంతం ప్రకారం నిరంతరాయంగా చేసిన కృషి ఫలితంగా ఉద్యమాలు సఫలీకృతం అయ్యాయని, ఒక్కరోజులో ఫలితం రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ జైలు శిక్ష అనుభవించడం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని మరిచిపోకుండా పోరాటం సాగించారని, దాని వల్ల ఆశించిన ఫలితం లభించి మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని, దీనిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, నిరంతరాయంగా లక్ష్యం కోసం శ్రమిస్తే ఫలితం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.మన నిత్య జీవితంలో అనేక ఒత్తిడులు వస్తాయని, అటువంటి అవరోధాలను ఎదుర్కొంటూ మన లక్ష్యాల సాధనకు నిరంతరాయంగా శ్రమించాలని అన్నారు. అనంతరం మహత్మ గాంధీ స్మారక నిధి వారు రూపొందించిన మహత్మ గాంధీ సూక్తుల పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, డి.ఎం. అండ్ హెచ్. ఓ. డాక్టర్ ప్రమోద్ కుమార్, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సి. సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్బంగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు

# స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, (**నేటి శుభోదయ**): భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించబోయే స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమము లో భాగంగా బుధవారం సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు సిఎంఓ పి.సుజాత ఆధ్వర్యం లో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భముగా సిఎంఓ పి.సుజాత మాట్లాడుతూ భారత ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి తో పాటు సంస్థ వ్యాప్తముగా గల అన్ని ఏరియాలు, డిస్పెన్సరీలలో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 భాగముగా పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని అదే విధముగా ప్రతి రోజు స్వచ్ఛందముగా మన ఇంటి లోని పరిసరాలను, పని ప్రదేశాలను పరిశుభ్రం చేసుకొని మన చుట్టూ ఆరోగ్యవంతమయిన వాతావరణాన్ని ఏర్పాటుచేసుకోవాలని కోరారు. అనంతరం సిఎంఓ పి.సుజాత , డాక్టర్లు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు సింగరేణి ప్రధాన ఆసుపత్రిలోని నర్సింగ్ కళాశాల, చుట్టూ ప్రక్కల ప్రదేశాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో డివై.సిఎంఓ కె నాగరాజు, డాక్టర్లు వి.శ్రీనివాస రావు, వి.చైతన్య కృష్ణ, కే.జగదీష్ కుమార్, ఎస్. ఇందిరా కళ్యాణి, కృష్ణవేణి, ప్రభాకర్, సీనియర్ పిఓ లు ఎం.శ్రీనివాస్, ఎన్.సుజ్ఞాన్, ప్రధాన ఆసుపత్రి సిబ్బంధి, నర్సింగ్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ రేణుక విద్యార్థినులు పాల్గొన్నారు.



# త్యాగధనులు చూపించిన మార్గంలో నడుద్దాం

### టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు

### బాపూజీ, లాల్ బహదూర్ శాస్త్రి లకు ఘన నివాళులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్02:ప్రపంచానికి అహింస, సత్యాగ్రహాన్ని ప్రభోదించి, శాంతిమంత్రమే హక్కుల సాధనకు పోరాటమార్గమని నిరూపించిన ఘనులు మహాత్మ గాంధీ అని అలాగే జై జవాన్, జై కిసాన్ అంటూ దేశ దృక్కోణాన్ని మార్చిన దార్శనికుడు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణంలో గాంధీ జయంతి సందర్భంగా రైల్వే స్టేషన్ వద్దనున్న గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో భారత మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ నడిచిన మార్గం ప్రతి ఒక్కరు అనుసరించాల్సిన మార్గమని, స్వతంత్ర భారతం కోసం ఆంగ్లేయులను ఎదురించి, భరతమాత సంకెళ్లు తెంచిన జాతిపిత మహాత్మా గాంధికి నమస్సుమాంజలి ఘటించుకుంటూ ప్రజలందరికీ గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జై జవాన్, జై కిసాన్ అంటూ దేశ దృక్కోణాన్ని మార్చిన దార్శనికుడని, ఎన్నో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యుడని కొనియాడారు. అంతేగాక దేశం కోసం నిత్యం పరితపించిన దేశభక్తుడని, స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్న సమరయోధుడు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి నమస్సుమాంజలులు తెలియజేస్తున్నానని తెలిపారు. మహానుభావులు సూచించిన ఆశయ మార్గంలో కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం స్వాతంత్రం నుండి నేటి వరకు ప్రజలకు సేవ చేసుకుంటుందని అన్నారు. భ్రష్టు పట్టిన రాజకీయాలను పారద్రోలుతూ నాటి నుండి నేటి వరకు గాంధీ చూపిన మార్గంలో ఆనాటి నెహ్రూ గాంధీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, నేటి సోనియా గాంధీ రాహుల్ గాంధీ వరకు దేశానికి ఆమోదయోగ్యమైన పాలన అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, జేవిఎస్ చౌదరి, డీసీసీ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, ఐఎన్టియూసి నాయకులు ఎంఏ రజాక్, మాజీ ఎంఎంసి చైర్మన్ భూక్యా రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయ ప్రకాష్, బొబ్బిల వెంకట్ యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో గాంధీ జయంతి వేడుకలు





దమ్మపేట ప్రతినిది(**నేటి శుభోదయ**): ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో గాంధీ జయంతి వేడుకలు స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ లో గాంధీజీ విగ్రహానికి ఆర్య వైశ్య సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ దార మల్లికార్జునరావు మాట్లాడతూ గాంధీ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు అని ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారుఅని సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు అని ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడుఅని ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు అని సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలుఅని అన్నారు ఈ కార్యక్రమం లో మండల పట్టణ ఆర్యవైశ్య సంగం ప్రెసిడెంట్లు పసుమర్తి రాంబద్రం, దార ప్రసాద్, జిల్లా యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కక్కిరాల శివ కృష్ణ సంఘం సభ్యులు, సత్తిపండు, పాపారావు,నాగేశ్వరావు,సాయిరాం,తదితరులు పాల్గొన్నారు...

## మెడికల్ సీట్స్ సాధించిన ఆర్యవైశ్య ముద్దు బిడ్డలు



దమ్మపేట ప్రతినిది(**నేటి శుభోదయ**): దమ్మపేట గ్రామానికి చెందిన గాధంశెట్టి కావ్య డా/ఆఫ్ వెంకటేశ్వరావు, చెడె తిలక్ సన్/ఆఫ్ శ్రీనివాసరావు. మెడికల్ నీట్ ఎక్సమ్ లో ర్యాంక్ లు సాధించి ఓపెన్ క్యాటగిరి లో తెలంగాణకే తలమణికంగా ఉన్న ఉస్మానియా మెడికల్ యూనివర్సిటీ , గాంధీ మెడికల్ యూనివర్సిటీ కాలేజీ లో సీట్లు సాధించారు. వారి యొక్క కృషి పట్టుదల తో ఈ సీట్లను ఓపెన్ క్యాటగిరి లో పొందినందుకు గాను విద్యార్థుల ను ప్రోత్సహించిన తల్లిదండ్రులను గాధంశెట్టి వెంకటేశ్వరావు– తులసి, చెడె శ్రీనివాసరావు – కళ్యాణి లను దమ్మపేట కు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దార యుగంధర్, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ దార మల్లికార్జునరావు, మాజీ జడ్పీటీసీ, పైడి వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకట రామారావు,మాజీ ఉపసర్పంచ్ కక్కిరాల రమేష్, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మాడ లక్ష్మీనారాయణ,మండల మరియు టౌన్ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్లు పసుమర్తి రాంబద్రం, దార ప్రసాద్ వెంకటేశ్వరావు ఎల్ఐసి,అద్దంకి లక్ష్మీనారాయణ సాయిరాం, ప్రదీప్, సురేష్ తదితరులు అభినందించారు.



## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సర్వమత ప్రార్ధనలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 02: జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా సింగరేణి డిస్ట్రిక్ అసోషియేషన్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నందు భారత దేశ సర్వమానవాళి శాంతిని కాంక్షిస్తూ బుధవారం సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి అండ్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ పి.సామ్యూల్ సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి పి.సామ్యూల్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ జయంతి సంధర్భముగా సింగరేణి డిస్ట్రిక్ అసోషియేషన్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యం లో సర్వమత ప్రార్ధనలు జరుపుకోవటం చాలా సంతోషం అని మహాత్మా గాంధీ కలల ను సాకారం చేసే విధముగా ఇకమత్యం తో జాతి, కుల భేదాలు లేకుండా కలసి మెలసి ఉండాలని, అహింసా, సేవా భావాన్ని ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఆ మహానుభావుని కలలను సాకారం చేయాలని కోరారు. అనంతరం సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నుండి సూపర్ బజార్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహం వరకు రెంజర్ టీం లీడర్లు, గైడ్ కెప్టెన్లు రోవర్స్,స్కౌట్స్ వివిధ పాఠశాలల విద్యార్ధిని విద్యార్ధుల తో కలసి ర్యాలీ నిర్వహించి మహాత్మా గాంధీ విగ్రహానికి పులమాలలతో, పూలతో ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధముగా స్వచ్ఛతా 4.0 సంధర్భముగా సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్, చిల్డ్రన్స్ పార్క్ నందు పరిసరాల ను శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బివిఎస్జి కో ఆర్డినేటర్ పి.సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు వి.వెంకట స్వామి, ఎల్.గోపాల కృష్ణయ్య, రామ స్వామి, భాగం శ్రీనివాస రావు, ఎం.అశోక్, బి.ప్రకాశ రావు, రాజ్యలక్ష్మి, దిలీప్, అక్బర్, షరీఫ్, స్కౌట్ మాస్టర్లు, రోవర్ స్కౌట్ లీడర్లు,రెంజర్ టీం లీడర్లు, గైడ్ కెప్టెన్లు రోవర్స్,స్కౌట్స్ వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు

### డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశాం



పాలూరి వి.ఎ.వరప్రసాద్ (**నేటి శుభోదయ**): ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి చిన్న కుమార్తె పలీనా అంజని కొణిదెల తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు. టిటిడి ఉద్యోగులు తీసుకువచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. పలీనా అంజని మైనర్ అయినందున తండ్రిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు.

## వారాహి డిక్లరేషన్




పాలూరి వి.ఎ.వరప్రసాద్ (**నేటి శుభోదయ**): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ రోజు తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారాహి డిక్లరేషన్ ఫైల్ ను తన వెంట తీసుకువెళ్లారు. రేపు తిరుపతిలో నిర్వహించే వారాహి సభలో డిక్లరేషన్ వెల్లడిస్తరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ రోజు తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారాహి డిక్లరేషన్ ఫైల్ ను తన వెంట తీసుకువెళ్లారు. రేపు తిరుపతిలో నిర్వహించే వారాహి సభలో డిక్లరేషన్ వెల్లడిస్తారు.

# మహాత్ముడి జీవితం ప్రపంచానికే ఆదర్శం

### మహనీయుల ఆశయాలను సాదించాలి
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
### సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 02: అహింసా మార్గాన్ని ఎంచుకొని ఎంతటి విజయాలనైనా సాధించవచ్చని నిరూపించిన జాతిపిత మహాత్మగాంధీ ప్రపంచానికే ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ, రాష్ట్ర సమితీల పిలుపులో భాగంగా సిపిఐ ఆధ్వర్యంలో శేషగిరిభవన్లో బుధవారం గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత గాంధీ చిత్రపఠానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, రామాటాకీస్ రోడ్డులోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో సాబీర్ పాషా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంకోసం తమ ప్రాణాలను ఘనంగా పెట్టి పోరాడిన నాటి మహనీయులను మరువవద్దని, వారి ఆశయాలను సాధించేందుకు భారత పౌరులుగా పునరంకితం కావాలన్నారు. దేశ స్వాతంత్ర్య సమరంలో ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను కోల్పోయారని బ్రిటీష్ దొరల కంబంద హస్తాల నుంచి దేశానికి విముక్తి కలిగించారన్నారు. అలాంటి వ్యక్తులలో మహాత్మాగాంధీ ప్రముఖంగా నిలుస్తాడని, అహింసా మార్గాన్ని ఎంచుకొని దేశ ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చి స్వాతంత్రోద్యమంలో భాగస్వామ్యం చేశాడన్నారు. నాటి స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగడం లేదని, ఏండ్లు గడుస్తున్నా స్వాతంత్ర్య పోరాట ఫలాలు పేదల దరిచేయడం లేదన్నారు. పాలకుల నేరపూరిత నిర్లక్ష్యంవల్ల అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితులను అధిగమించేందుకు ప్రజలు చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని, అందుకోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలను చైతన్యవంతం చేసే భాధ్యతను స్వీరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, కొమారి హన్మంతరావు, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పోగుల కోటేశ్వరరావు, గోనె మణి, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయకుమార్, పి సత్యనారాయణాచారి, గుత్తుల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, ధనలక్ష్మి, సర్వేశ్వర రావు, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.




# రాజస్థానీ సేవాసంఘం సేవలు అభినందనీయం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
### రైల్వే స్టేషన్ రామాలయంలో మహా అన్నదానం ప్రారంభించిన సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ (నేటి శుభోదయ) అక్టోబర్ 02: వ్యాపారాలకే ప్రాధాన్యత ఇవ్వకుండా స్వచ్ఛంద సేవాకార్యక్రమాలు చేపడుతూ తమవంతు సహకారాన్ని అందిస్తున్న రాజస్థానీ సేవా సంఘం సమాజంలో మంచి గుర్తింపు తెచుకుంటోందని, ప్రజలకు వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ అవరణ ఉన్న రామాలయంలో రాజస్థానీ సేవా సంఘం ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని అయన ప్రారంభించి మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుంచి వ్యాపార నిమిత్తం కొత్తగూడెం ప్రాంతానికి వచ్చి స్థిరపడిన రాజస్థానీ కుటుంబాలు సమిష్టిగా ముందుకు సాగుతూ సమాజ సేవ చేసేందుకు పూనుకోవడం హర్షణీయమని, వారికి ఎలాంటి సమస్యలు వచ్చినా స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులు మరిన్ని సేవలు అందించాలని సేవా సంఘ సభ్యులకు కోరారు. కార్యక్రమంలోటిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి, కోనేరు చిన్ని, నాగేందర్ త్రివేది, అర్జున్ రావు, అశోక్ రాఠి, దుర్గా శంకర్, జాజు, రాజేంద్ర ప్రసాద్, అగర్వాల్, దిలీప్ కుమార్ జైన్, హంసరాజు జకోటియ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

# వృద్ధుల పట్ల ఆత్మీయతను చూపాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, అక్టోబర్ 02 (నేటి శుభోదయ): చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న ముత్తబాయి మెమోరియల్ శ్రీ జ్యోతి అనాధ వృద్ధాశ్రమంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించి వృద్ధుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మెడికల్ క్యాంపు,న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధాప్యం శాపం కాదని వృద్ధులు తమ జ్ఞానం మరియు అనుభవంతో మన సమాజాన్ని సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవలసిన బాధ్యత వారి కుమారులు పైన ఉంటుందని, వారి పోషణను చూడకుండా నిరాధారణకు గురి చేసినట్లయితే సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ యాక్ట్ ప్రకారం ఆర్డీవో కోర్టులో దరఖాస్తును ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ మలిదశలో వారు కోరుకునేది చిన్న పలకరింపు, ఆత్మీయత అని తెలిపారు. న్యాయ సంబంధమైన సమస్యలు ఏమైనా ఉంటే డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కు దరఖాస్తును ఇవ్వడం ద్వారా ఉచితంగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. రామారావు, న్యాయమూర్తి జి. భానుమతి ఆర్గనైజేషన్ కు బియ్యం, బ్రెడ్, అరటిపండు, కొంత నిత్యవసర సామగ్రికి సరిపడా చేయూతను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు , డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు,న్యాయవాది మెండు రాజమల్లు, స్టాఫ్ నర్స్ జ్యోతి, ఆశ్రమం నిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహిచిన

### మాజీ మేయర్ జక్కా వెంక రెడ్డి






పిర్జాదిగూడ (**నేటి శుభోదయ**): జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం ప్రారంభించారు.



ఈ సందర్భంగా జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ .... భారతస్వాతంత్ర్య ఉద్యమానికి మహాత్మాగాంధీ చేసిన అసమానమైన కృషిని స్మరించుకుంటూ మహాత్ముడు నమ్మిన సత్యం, అహింస మార్గంలో మనందరం నడుచుకోవాలని, ప్రతి ఒక్కరు తమ జీవిత విలువలను తమను తాము పునఃసమీక్షించు కోని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల,ఆంజనేయులు, యాసరం శ్రీనివాస్, బాలరాజు, గడీల జగన్ రెడ్డి, చిర్ర సంతోష్,శంకర్రావు, శ్యామల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతి అనాధ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం ను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, అక్టోబర్ 02 (నేటి శుభోదయ): జాతిపిత మహాత్మా గాంధీ , దేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా ప్రధాన న్యాయమూర్తి,న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ జ్యోతి వృద్ధాశ్రమంను మంగళవారం సందర్శించారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న పలువురు వృద్ధులను, మానసిక,శారీరక వికలాంగులను ఆదరణతో పరామర్శించారు. నిర్వాహకులకు నిత్యవసర వస్తువులను సమకూర్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అని ఎక్కడో ఉన్న పుణ్యక్షేత్రాలను అధిక వ్యయ ప్రయాసలతో దర్శించి వెళ్లడం కన్నా ఇలాంటి అనాధలకు సహాయపడటం నిర్వాహకులకు సహకరించడం ఎంతో పుణ్యం కలిగజేస్తుందని ఉద్ఘాటించారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు పట్నం జ్యోతి, పట్నం సామంత్ లను మిక్కిలి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బత్తుల రామారావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్ రావు, మెండు రాజమల్లు,న్యాయశాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, సెక్రటరీ డి రవి తదితరులు పాల్గొన్నారు.

## పింక్ కలర్ రాజీవ్ గృహ కల్ప సముదాయాన్ని అధికారులతో కలిసి సందర్శించిన కార్పొరేటర్



రాజేంద్రనగర్ ప్రతినిధి(**నేటి శుభోదయ**): రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆర్ జి కె పింక్ క్వార్టర్స్ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు చాలా రోజులుగా మంచి నీటి సరఫరా కోసం తీవ్ర ఇబ్బందులూ ఎదుర్కొంటున్నామని స్థానికులు కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకుని రావడం తో వెంటనే మంచి నీటి సరఫరా కోసం ఈరోజు రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి వాటర్ బోర్డు జిఎం సాయి లక్ష్మీ, మరియు జనరల్ మేనేజర్ వాటర్ బోర్డు సిబ్బంది తో కలిసి కాలనీ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కార్పొరేటర్ వాటర్ బోర్డు అధికారులతో మాట్లాడి ప్రజలకు ఇబ్బందులూ తలెత్తకుండా రెండు మూడు రోజులల్లో మంచి నీటి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని కాలనీ వాసులకు తెలియజేయడం జరిగింది.

## జాతిపిత మహాత్మాగాంధీకి కాంగ్రెస్ పార్టీనేతల నివాళులు.



గండిపేట ప్రతినిధి **(నేటి శుభోదయ):** స్వతంత్ర సమరయోధుడు బ్రిటిష్ తెల్లదొ రలను శాంతియుత పోరాటంతో దేశంనుంచి తరమికొట్టడంలో కీలక భూమికను పోషించి తుపాకీ తూటలకు హత్మబాలీదానం చేసిన మహనీయుడు జాతి పీత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్ పరిధిలో ఛైర్మెన్ కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతం కస్తూరి నరేందర్ మాట్లాడుతూ..... మహాత్మా గాంధీ అనే మహనీయుడు దేశ స్వతంత్రం కోసం పోరాడకుంటే తెల్లదోరల నుంచి భారత దేశానికి స్వతంత్రం వచ్చేదే కాదన్నారు. అయన పోరాట పలితంగా మనకు స్వతంత్రం లభించిందని కొనియాడారు మహాత్మా గాంధీ లాంటి దేశభక్తి గల నేతలు మన నేలపైన పుట్టాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నారు.ప్రతి ఒక్క పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని అయన ఆశభావం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, మహిళనేతల పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలు పాత పోలీస్ స్టేషన్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు



శంషాబాద్ ప్రతినిధి**(నేటి శుభోదయ):** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ నేతలు పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్,మల్కారం వ్యవసాయ బ్యాంకు చైర్మన్ బూర్కుంట సతీష్, సల్వేంద్రి వెంకట్ రెడ్డి, చిన్న గోల్కొండ వ్యవసాయ శాఖ సహకార సంఘం డైరెక్టర్ మంచర్ల మోహన్ రావు, కొనమల్ల శ్రీనివాస్ ఇంకా ఉద్యమకారులంతా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేశారని అలాగే తెల్లజర్ల కబంధహస్తాల నుంచి భారతదేశానికి విముక్తి కల్పించాలని కోరుతూ ప్రపంచ దేశాలన్నీ తిరిగిన జాతిపిత మహాత్మా గాంధీ దేశానికి ఆదర్శమని కొనియాడారు. ఎన్నో పోరాటాల ఫలితంగా తెల్లదొరలు మన దేశాన్ని విడిచి వెళ్లి పోయే తరుణంలో తుపాకీ తూటాలకు బలైన మహాత్మా గాంధీ దేశానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఆయన పోరాట ఫలితంగానే నేడు మనకు దేశ స్వాతంత్రం లభించిందని వారు అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం ఇలాంటి ఉద్యమ వాళ్ళతో శాంతియుత పోరాటం చేసి దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టిన మహనీయుని చిరస్ చిరకాల స్మరనీయుడని కొనియాడారు. యొక్క యువత మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తి కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు.

## నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



రాజేంద్రనగర్ **(నేటి శుభోదయ):** రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ అంగన్వాడీ కేంద్రం లో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వారి ఇరువురి జయంతి వేడుకలను నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా నవ యువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యం, సామరస్యం, సమానత్వంపై ఆధారపడిన ఆయన జీవితం, ఆదర్శాలు ఎల్లప్పుడూ దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. అదేవిదంగా లాల్? బహదూర్? శాస్త్రి ఇచ్చిన జై జవాన్, జై కిసాన్ నినాదం భావి తరాలకు కూడా ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. దేశ స్వాభిమానం కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. అంగన్వాడీ టీచర్ అనిత మాధవి మాట్లాడుతు నవ యువ యూత్ క్లబ్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.నవ యువ యూత్ క్లబ్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు అనిత, మాధవి, సంగీత, ఇంద్ర, మంగ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సమాజహితమే మహాత్మాగాంధీ అభిమతం

### జడ్పీ.టి.సి,వాళ్ల రంగారెడ్డి



వి.ఆర్. పురం,ప్రతినిధి (నేటి శుభోదయ)అక్టోబర్ 2:- సమాజ హితమే మహాత్మాగాంధీ అభిమతమని జడ్పీ.టి.సి,వాళ్ల రంగారెడ్డి,రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, అన్నారు.బుధవారం మండలంలోని రేఖపల్లి, పంచాయతీలో గాంధీజయంతి వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్.డబ్ల్యూ.పి.సి. కర్మాగారం వద్ద ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ,చిత్రం పటానికి పూలమాలవేసి నివాళ్ళర్పించారు.ఈసందర్భంగా తదుపరి పారిశుద్ధ్య కార్మికులకు సాల్వా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ సత్యం,అహింస ఆయుధాలు, భారత దేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి నడిపిన జాతిపిత గాంధీజీని ఈసందర్భంగా గుర్తుచేసుకున్నారు.స్వరాజ్యం సాధించిన బాపూజీ కలలుగన్న గ్రామస్వరాజ్యంసాకారంచేయడమే మన కర్తవ్యం కావాలి.అని అన్నారు.సమాజ హితమే



అభిమతంగా తన జీవితాన్నే త్యాగం చేసిన మహాత్ముడు నడిచిన మార్గం మనకు స్ఫూర్తి. మనం కూడా!ఆ మార్గంలో నడవాలని,యువత,యువకులు, చెడువ్యసనాలకు,దూరంగా ఉండాలని క్రీడాఆశక్తి చూపాలని సూచించారు.విద్యార్థులు చెడు మార్గంలో పోకుండా గాంధీజీ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.పారిశుద్ధ్య కార్మికులు వాళ్ల సేవలను మరవలేవనికొనియాడారు. ఈకార్యక్రమంలో



తెలుగుదేశంపార్టీ నాయకులు ప్రకాశ్రావు,చంద్రశేఖర్,జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ,రేఖపల్లి సచివాలయ సెక్రటరీ శివ ప్రసాద్, కార్యకర్తలు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన సరుకులు షాపులోఉన్నా!..నేరమే

### జరజాగ్రత్త? తనిఖీలు ఉంటాయి

వి.ఆర్.పురం ప్రతినిధి (నేటి శుభోదయ)అక్టోబర్ 2:-షాపు ఏదైనా!యజమాని ఏవ్వారైనా!కాలంచెల్లిన సరుకులు,షాపులో ఉన్నా!అమ్మినా నేరమే,అధికధరలు అమ్మితే మరీ నేరం.ఏజెన్సీ గ్రామాల్లో తినుపధార్థాలు కాలం చెల్లినవి అమ్ముతున్నారని,ఆరోపణలు ఉన్నాయి."ఎం.ఆర్.పి,"రెట్లకంటే ఎక్కువ అమ్మినట్లు సమాచారం సంబంధిత అధికారులు తెలియజేస్తే,చర్యలుతీసుకుంటామని,అధికారులు బహిరంగగానే చెప్పడం విశేషం.చిన్న పిల్లలుతినే బిస్కెట్ పాకెట్లు కాలం చెల్లినవి అమ్మితే కఠినంగా వ్యవహారం ఉంటుందని, హెచ్చరికలు చూస్తూనేవున్నాం.ఏది ఏమైనా ముఖ్యంగా తినే పదార్థాల విషయంలో కాంప్రమైజ్ ఉండదని, కల్తీచేసి అమ్మినా పిర్యాదులువస్తే! చర్యలు తీసుకుంటామని,తూకాల్లో తేడా వచ్చినా!పిర్యాదులు వస్తే శాస్వితంగా షాపులను సీజ్ చేసే అధికారం,సంబంధిత అధికారులకు ఉంటుందని,వినియోగధారుడు పిర్యాదు నేరుగా చేస్తే కటినంగా ఉంటుందని,మోసాలకు పాల్పడకుండా,నాణ్యమైన వస్తువులను అమ్మాలని,తూకాల్లో మోసం చేయొద్దని,కాలంచెల్లిన సరుకులను అమ్మడం నెరమని చట్టాలు,చెప్పుతున్నాయని ఇది గమనించాలని విజ్ఞప్తి.

## గాంధీజీ ఆశయాలే మనందరికీ స్ఫూర్తి - రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, అక్టోబర్ 02 (నేటి శుభోదయ): భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానుభావుడు గాంధీజీ ఆశయాలే భారతీయులందరికి స్ఫూర్తిదాయకం అని డి సి ఎం ఎస్ చైర్మన్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మార్కెట్ లోని గాంధీ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మార్కెట్ లో సద్భావనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస, సమరస్య విధానాలు, స్వాతంత్ర్యం సమపార్జించడంలో ప్రజలందరికి మార్గదర్శకంగా నిలిచారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన ఉద్యమం నేటి సమాజంలో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. గాంధీజీ ఆశయాలకనుగుణంగా ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో పయనించాలని అన్నారు.

### లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహనికి నివాళులు

భారతదేశం రెండవ ప్రధానిగా పాలన చేసిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పాల్వంచ శాస్త్రి రోడ్ లోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రజలకోసం అయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకి రెడ్డి, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఎస్. ఏ. జలీల్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు మేదరిమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర్, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కనగాల నారాయణ, జమ్ముల సీతారాంరెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం, కందుకూరి రాము, అడ్వకెట్ శివారెడ్డి, కాపర్తి వెంకటాచారి, దొప్పలపూడి సురేష్, పాబోలు నాగేశ్వరరావు, పి. నరహరి, ఎస్.కె చాంద్ పాషా, చింతా నాగరాజు, కాపా శ్రీను, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, పైడిపల్లి మహేష్, వజ్జల రాము, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్ల సుందర్ రావు, శనగా రాంచందర్ రావు, మస్నా శ్రీనివాస్, భట్టు వీరు, యమ్మన మల్లికార్జున్, మాలోత్ కోటి నాయక్, ఓలపల్లి రాంబాబు, తిరుమల రమేష్, బాషా, కిలారు నాగమల్లేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే మహిళా శక్తి కార్యక్రమం

### రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు...
### మహదేవ్ పూర్, కాటారం మండలాలలో మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభం...
### కాటారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం ఆవిష్కరణ....
### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే.



పెద్దపల్లి, మంథని నేటి శుభోదయ **(నేటి శుభోదయ):** మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మహదేవ్ పూర్ మండల కేంద్రంలోనీ కొమురం భీం సెంటర్ లోను, కాటారం మండలం కొత్తపల్లి వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా







ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్లు మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. కాటారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహత్మా గాంధీ విగ్రహాన్ని మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరేలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ గారు బాబు మాట్లాడుతూ... మహిళా శక్తి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తాయని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు. ఈ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ, స్థానిక ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడానికి దోహదపడతారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్యాంటీన్ల ప్రాముఖ్యత, మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధానాలు, మహిళా శక్తి పెంపుదలకు ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జిల్లాలోని మహిళలు మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ అవినాష్, డిపిఓ



నారాయణ రావు,మహాదేవపూర్ కాటారం మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధంపై శపథం..
### రంగారెడ్డి జిల్లాలో ప్రజల చైతన్యానికి హైదర్ గూడా లో శ్రీకారం

## దావత్ లలో మందు బంద్...



రాజేంద్రనగర్ ప్రతినిధి **(నేటి శుభోదయ):** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా వాసులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. శుభకార్యాలలో, దావత్ లలో మద్యపానాన్ని నిషేధిస్తూ తీర్మానించారు. అన్ని సామాజిక వర్గాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు సమిష్టిగా దావతులలో మద్యపానం జోలికి వెళ్లరాదని , నిర్వాహకులు మద్యం సర్వ్ చేయరాదని శపథం చేశారు. పెండ్లిల్లు, డిన్నర్ల వంటి శుభకార్యాలలో, లేదా దావత్ లలో బహిరంగంగా మద్యపానం సేవించడం వల్ల మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని , యువతరంపై దుష్ప్రభావం చూపుతోందని రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఇది సమాజంపై కూడా చెడు ప్రభావం చూపుతోందని వక్తలు అన్నారు. ఆర్థిక స్తోమత ఉన్న ధనవంతులు దావత్ లో మద్యపానం పంపిణీ చేయడం వల్ల ఆర్థిక స్తోమత లేని పేద మధ్య తరగతి వాళ్లు కూడా అదే దారిలో వెళ్లి ఇబ్బందులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని విచారం వ్యక్తం చేశారు. బహిరంగ మద్యపాన సేవనం ఏమాత్రం సమంజసం కాదని, నాలుగు గోడలకు పరిమితం కావలసిన పనులు బహిరంగంగా జరగడం వల్ల సమాజంపై ఎటువంటి ప్రభావం చూపుతోందో తెలుసుకోవాలని నాయకులు స్వచ్ఛంద సంస్థల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దావతులలో మందు బంద్ చైతన్య ఉద్యమం అత్తాపూర్ హైదర్గూడా నుంచి ప్రారంభమైందని, మొదట రంగారెడ్డి జిల్లాలో ఈ నిషేధం అమలుకు ఉద్యమిస్తామని వారు శపథం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, మేడం రామేశ్వరరావు, నారగూడెం మల్లారెడ్డి, మొంద్ర కొమురయ్య, వనం నరసింహ, చిట్టి గారి చిన్న నరేందర్, సోమవారం రాజ్ కుమార్ ,కార్పొరేటర్ సంగీత, మాజీ కౌన్సిలర్ రవీందర్, రణభక్త సమాజం అధ్యక్షులు మొంద్ర నరసింహ, బర్ల మల్లారెడ్డి కోలన్ సుధాకర్, సాబాద విజయ్, శేఖర్ రెడ్డి, సామాజిక కార్యకర్త జర్నలిస్టు మేడం మధుసూదన్ , రావుల జంగయ్యతదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ 61 వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు ఆధ్వర్యంలో..

## నగర సంకీర్తన..



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ శ్రీ వెంకటేశ్వర స్వామిని క్షమాపణ వేడుకుంటూ దీక్ష ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన పిలుపుమేరకు పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం 61 వ వార్డు పరిధిలో ఈరోజు బుధవారం వార్డు కమిటీ ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు, వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు మాట్లాడుతూ.. ధర్మో రక్షతి రక్షితః.. హైందవ సనాతన ధర్మాన్ని కాపాడాలని ఆయన కోరారు, గత ప్రభుత్వం పాలనలో జరిగిన తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జంతువులకు కొవ్వు పదార్థాలు కలవడం జరిగింది, ప్రసాదాన్ని హిందూ భక్తులు చాలా పవిత్రంగా భావిస్తారు, రాష్ట్రంలో , దేశంలో, మరియు ప్రపంచవ్యాప్తంగా హిందువుల మనోభావాలు



దెబ్బతిన్నాయి, దీని బాధ్యతగా వేద భూమిలో పుట్టిన ప్రతి హిందువు సనాతన ధర్మాన్ని కాపాడాలని గోవింద నామ స్మరణతో శ్రీ హనుమాన్ దేవాలయం (మెయిన్ రోడ్ మల్కాపురం) నుండి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం (ప్రకాష్ నగర్) వరకు నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అక్టోబర్ 3 తారీకు గురువారం సాయంత్రం 7:00 గంటలకి జనసేన పార్టీ ఆఫీస్ వెంకన్నపాలెం నందు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నామ సంకీర్తన కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త అంగ ప్రశాంతి మాట్లాడుతూ.. హైందవ సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సెక్రెటరీ గొంప శంకర్ యాదవ్ ,ఉపాధ్యక్షులు ఎం తులసీదాస్, జాయింట్ సెక్రెటరీ జె శంకర్రావు , టి ప్రేమ్ కుమార్ , జె మోహన్ , డి మోహన్ రావు ,అభిరాం , ఉరుకుటి భార్గవ్,ఎన్ శంకరమ్మ , అడ్వకేట్ టి నాగలక్ష్మి , సాయి భక్తులు పిల్లి శంకర్, సారిపల్లి శంకర్, కృష్ణారెడ్డి, తవిటి నాయుడు మాస్టారు,శాంతా కుమారి, రెడ్డి వర, భాగ్య ప్రసన్న, లక్ష్మి, వెంకటలక్ష్మి ,వీర మహిళలు ,భక్తులు, అర్చకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ నాయకులు మరియు కార్య కర్తల సమావేశం సీతారాం ధూళిపాళ అధ్యక్షతన, నెక్నాంపూర్ కంబగళ్ల ధనరాజ్ ఆఫీసులో జరిగినది. ముందుగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు సమర్పించడం జరిగింది. ఈ సమావేశంలో వార్డు వారిగా పార్టీ నిర్మాణం, మణికొండ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా రహదారుల నిర్వహణ, మంచినీటి సదుపాయం, ట్రాఫిక్ సమస్య, తీవ్ర కరెంటు సమస్యలు, పార్టీ కేడర్ కి ట్రైనింగ్, స్ట్రీట్ లైట్స్, జంతు సంరక్షణ సెంటర్, టి.జి.ఆర్.టి.సి బస్ స్టాప్ ల నిర్వహణ మొదలగు వాటిపై చర్చించడం జరిగింది. ప్రజా సమస్యలపై పార్టీ పరంగా ప్రతి నిత్యం సమస్యల పరిష్కారం కొరకు సంబంధించిన ప్రభుత్వ శాఖలతో చర్చించడం జరుగు తుంది.రేపటి నుంచి పైన తెలిపినసమస్యలపై కార్యాచరణ చేపట్టాలని తీర్మానాలు చేయడం జరిగింది.

## ఆధార్ - బ్యాంకు ఏకౌంట్ లింకు తప్పనిసరిగా....!

### తహాసిల్ధార్ ఎస్ సుబ్బారావు



వి.ఆర్.పురం ప్రతినిధి(నేటి శుభోదయ)అక్టోబర్ 2:- ఆధార్ బ్యాంకు ఏకౌంట్,లింకు ఉంటే వరద నష్టపరిహారం జమవుతున్నాయని,ఆధార్ తో బ్యాంకు లింకు లేకుంటే జమ కావడం ఆలస్యం అవుతుందని వర రామచంద్రాపురం తహాసిల్ధార్ ఎస్ సుబ్బారావు,స్పష్టం చేశారు. బుధవారం కార్యాలయం ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈసందర్భంగా ఆయన ముఖ్యమైన సూచనలు చేశారు.ముందుగా ఆధార్ కి బ్యాంకు ఏకౌంట్,లింకు ఉందో,లేదో, సూచుకోవాలని తెలియజేశారు.ఒకవేళ లేకుంటే ఆధార్ నెంబర్ లింకు అయిన వెంటనే నగదు జమ అవుతాయని తెలిపారు.బాధితులు గమనించాలని కోరారు.

## పింఛన్ రావడంలేదని పింఛన్ లబ్ధిదారులు గాంధీ కి వినతిపత్రం



ఖమ్మం(**నేటి శుభోదయ**): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతున్న కానీ 25వ డివిజన్ లో కొంతమంది వికలాంగులు , వితంతువులు , వృద్ధులు దిక్కులేని నిరుపేద పింఛన్ లబ్ధిదారులు గాంధీ దిక్కంటూ గాంధీ పార్క్ లో ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు . గత ప్రభుత్వం కూడా మాకు అన్యాయం చేసిందని అన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వాలకు స్పృహ కలిగించి తమకు పింఛన్ ఇప్పించాలని గాంధీజీని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రదీప్ కుమార్ , ఎండి అన్వర్ , శ్రీను , తంగిశెట్టి అనసూయమ్మ , విజయలక్ష్మి , ముల్లపాటి నాగమణి , బోనగిరి నాగమణి తదితరులు పాల్గొన్నారు .

## 48వ డివిజన్లో దయ్యాల వెంకటేశ్వర్లు తంగిళ్ళపల్లి ఉపేందర్ కి ఘన నివాళులర్పించిన తోటరామారావు



ఖమ్మం(**నేటి శుభోదయ**): స్థానిక ఖమ్మం నగరంలో 48 వ డివిజన్ పద్మావతి నగర్ ప్రాంతవాసి సారధి నగర వాసి తంగేళ్లపల్లి దేవేందర్.. అను వ్యక్తులు అనారోగ్య కారణాలతో గుండెపోటు వచ్చి మరొకరు మృతి చెందినారు... వారి లిమృతి కి తక్షణ సాయం కొరకు మనసున్న నాయకుడు మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఒక్కొక్కరికి 5000/- అందచేసి వారి ఓదార్యాన్ని తెలియచేసారు.. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ ఖమ్మం నగరం సారధి నగర్ లో చనిపోయిన వీరిద్దరూ వరదల కారణంగా ఆలోచించుకుంటూ చనిపోవడం జరిగిందని అన్నారు 48వ డివిజన్లో వరదలు వచ్చిన దగ్గర నుండి సుమారు 10 నుంచి 15 మంది చనిపోవడం జరిగిందని. ఇవి అన్ని మనస్థాపనతోనే జరిగాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని మాజీ కార్పొరేటర్ తోట రామారావు కోరారు. ముమ్మాటికి



ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని అందువలన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా తోట రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో స్థానికులు మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీపతి రాము.. శ్రీపతి చిరంజీవి.. తంగేళ్లపల్లి రమేష్, ములుగురి యాకుబ్, సిగ కనకరాజు, సింగరపు త్రినాథ్, బత్తిని సందీప్,చిర్ర ఉపేందర్.. తవిడబోయిన రవీంద్ర, వంగల వెంకట్ దయ్యాల రాం మల్లేశం సతీష్ కుమార్ నాగేశ్వరరావు గురికేశం దేవర ఎంకన్న మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు ..

## ఘనంగా గాంధీ జయంతి

### ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్



వి.ఆర్.పురం ప్రతినిది(**నేటి శుభోదయ**): గాంధీ జయంతిని పురస్కరించుకొని,ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్, ఆయుర్వేద వైద్యశాల ఆవరణలో బుధవారం,మహాత్మగాంధీ, చిత్రపటానికి జమాల్ ఖాన్ పూలమాలలను వేసి వర్ధంతిని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుత జీవనం,సహనం దయాగుణం,అహింస,లౌకితత్వం నిరాడంబరత కు నిదర్శనం మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని పేర్కొన్నారు.నేటి యువత హింసాయుతా మార్గంలోఅనేక అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని బానిససంకెళ్ల నుండి భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన



మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని జీవనం కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జే.కే.సి.టి,ట్రస్ట్ సభ్యులు వహీదుల్లాఖాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమామహేశ్వరరావు,ముత్యాల శ్రీరామ్, పసుపులేటిసాల్మన్‌రాజు, పొదిలి రామారావు, ట్రస్ట్ సభ్యులు రాచూరి చంద్రశేఖర్,షారుక్, సోహెబ్ ఖాన్,ఎస్ కే రియాజ్, రమణయ్య,షరీఫ్,అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన పిల్లల కోసం పోషణ్ మహా 24 ను కట్టుదిట్టంగా అమలు

**రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు**

**పోషక లోపం పిల్లల బాలామృతం ప్లస్ తప్పనిసరిగా అందించాలి**

**అంగన్వాడీ టీచర్లకు, సహాయకులకు ప్రత్యేక మెడకల్ క్యాంపు నిర్వహణ**

**శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పోషన్ మహా 2024 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(**నేటి శుభోదయ**): ఆరోగ్యవంతమైన పిల్లల కోసం పోషణ్ మహా 24 ను కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఐటీ , పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం మంథని పట్టణం శివ కిరణ్




గార్డెన్స్ లో శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పోషన్ మహా 2024 ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంత్రి డి. శ్రీధర్ బాబు పాల్గొన్నారు.పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా శివ కిరణ్లో గార్డెన్ లో ఏర్పాటు చేసిన అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతం, మొదలగు కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరాల వయసు వరకు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్య వంతమైన పిల్లలు తయారవుతారని అన్నారు. పిల్లలకు మంచి పోషకాలు అందించాలని లక్ష్యంతో భారత ప్రభుత్వం పోషణ్ మహా-24 కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు.జిల్లాలోని అర్బన్ గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ మహిళలకు సేవలు అందిస్తున్న అంగన్వాడి టీచర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అనేక కార్యక్రమాల అమలులో అంగన్వాడి టీచర్లు సహాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారని మంత్రి తెలిపారు.కరోనా సమయంలో దేశమంతా లాక్ డౌన్ నిర్వహించినప్పటికీ క్షేత్రస్థాయిలో కరోనా మహమ్మారి , దీని పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారని తెలిపారు. రాబోయే రోజులలో అంగన్వాడీ



టీచర్లకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు.ఐసిడిఎస్ లో జిల్లాలో ఎక్కడైనా అంగన్వాడీ టీచర్లు సహయకుల పోస్టులు ఖాళీ ఉంటే వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంగన్వాడి భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం నాణ్యతలో ఎక్కడా లోపం జరగవద్దని, అందరికీ పౌష్టికాహారం సమగ్రంగా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సిడిపిఓ లను ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లకు, సహాయకుల ఆరోగ్య పరిస్థితులు చెక్ చేసేందుకు మెడికల్ క్యాంపు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ ను కోరారు.పౌష్టికాహారం ప్రాముఖ్యత పై సదస్సుల నిర్వహణ, ఎటువంటి ఆహారంలో ఏ పోషకాలు ఉంటాయి, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాల పై విస్తృత ప్రచారం కల్పించాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంగన్ వాడి కేంద్రాలను పూర్వ విద్యా కేంద్రాలుగా మారుతున్నాయని, కర దీపిక, ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు ఆట పాటలతో బోధన అందించాలని అన్నారు. ప్రతి రోజు అంగన్ వాడి కేంద్రాలలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం బోధన జరగాలని అన్నారు.ప్రతి బుధవారం పోషక లోపం ఉన్న పిల్లల తల్లి తండ్రులతో పిల్లల అందించాల్సిన పోషకాహారం, పాటించాల్సిన శుభ్రత పై అవగాహన కల్పించాలని కలెక్టర్



సూచించారు. గ్రామాలలో అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లల జాబితా ఉంటే సేకరించి సమర్పించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, ప్రతి పిల్లవాడి ఎత్తు, బరువు పరిశీలించి సరైన వివరాలు నమోదు చేయాలని, పోషక లోపాలు ఉన్న పిల్లలకు బాలామృతం తప్పనిసరిగా అందజేయాలని కలెక్టర్ అంగన్ వాడి టీచర్లకు సూచించారు. గర్భిణీ స్త్రీలకు అనేమియా ఉంటే అవసరమైన పోషకాహారం, మందులు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విలోచవరం అంగన్వాడీ సెంటర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ తా హీ సేవ పోస్టర్ ను విడుదలచేసారు.ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్ , జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, అంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయంలో పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమం

నల్ల పోచమ్మ దేవాలయంలో మంగళవారం మహాలయ అమావాస్య సందర్భంగా దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. ప్రతి అమావాస్యకు బాబుల్ రెడ్డి నగర్ కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న కార్యక్రమం. అలాగే పోచమ్మ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ లైట్లు తో తీరొక్క పూలతో (రంగురంగుల పూలతో) దేవాలయాన్ని అతి సుందరంగా అలంకరణ చేయడం జరిగింది

### దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని మొదటి రోజు

1) శ్రీ బాల త్రిపుర సుందరి దేవి గ 2) శ్రీ గాయత్రీ దేవిగా 3) శ్రీ అన్నపూర్ణ దేవిగా 4) శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవిగా 5) శ్రీ మహా చండీ దేవిగా 6) శ్రీ మహాలక్ష్మి దేవిగా 7) శ్రీ సరస్వతి దేవిగా (మూల నక్షత్రం) 8)శ్రీ దుర్గా దేవిగా (దుర్గాష్టమి) 9) శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా 10) శ్రీ రాజరాజేశ్వరి దేవిగా ఇలా ప్రతిరోజు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరణ చేసుకుంటూ ప్రతిరోజు దేవాలయంలో వివిధ కార్యక్రమాలు జరుపుకోవాలని జరుగుతుంది. చివరి రోజు అయిన దసరా నాడు మేళ తాళాలతో భాజ భజస్త్రీలతో ఆటపాటలతో జెమినీ కి రావడం జరుగుతుంది జమ్మి చెట్టుకు పసుపు కుంకుమ పూలు పత్రి కొబ్బరికాయలు తోటి పూజించి ఒకరికొకరు కలుసుకొని దసరా శుభాకాంక్షలు తెలపడంతో



ఈ దసరా నవరాత్రి ఉత్సవాలు పోచమ్మ గుడి దగ్గర జరుపుకొని అక్కడితో దసరా ప్రోగ్రాం ముగియడం జరుగుతుంది. ఈ కార్యక్రమం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరుగుతుందిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ కురుమ, సోమ శ్రీనివాస్ గుప్తా, పోతురాజు మల్లేష్, బెల్లంపల్లి వెంకటేష్,లక్ష్మణ్, ఎల్ కిష్టప్ప, ఎస్ హనుమంతు,సెంట్రింగ్ శంకర్, వెంకటరమణ గుప్తా, జగదీష్, ఆవుల కృష్ణ, ఎం మల్లేష్, కే శేఖర్, రమేష్ రెడ్డి, దుప్పల్లి శివకుమార్, బాయ్ కాడి అంజి, జి రాజ్ కుమార్, సెంట్రింగ్ సాయి, రాజ్ కుమార్ ఎలక్ట్రిషన్, జాజాపురం నరేష్, దేవాలయ కమిటీ సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుంది.

## ఘనంగా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

### ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్

ఖమ్మం(**నేటి శుభోదయ**): జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావులు,శ్రేణులతో కలిసి గాంధీ గారి చిత్రపటానికి మరియు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ...గాంధీ సేవలను గుర్తు చేసుకున్నారు. అహింసా, శాంతి తన ప్రధాన అస్త్రంగా ఆనాడు ప్రజల్లో చైతన్యం కల్పించి దేశవిదేశాల్లో తన గుర్తింపు తెచ్చుకున్నాడని కొనియాడారు. నేడు రాహుల్ గాంధీ కూడా గాంధీ మార్గంలో ప్రజల మధ్య ఐక్యత శాంతి నెలకల్పాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని





అన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీ, శాస్త్రి ల స్ఫూర్తి తో ముందుకు పోవాలని సూచించారు.అనంతరం గాంధీ చౌక్ ఉమెన్స్ కాలేజీ దగ్గర నుండి ర్యాలీ గా మహాత్మా గాంధీ విగ్రహం వరకు నిర్వహించి అక్కడ జరిగిన కార్రమంలో పాల్గొని, తరువాత మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా ఐయన్టియుసీ, మహిళా కాంగ్రెస్, సేవాదళ్,కిసాన్ కాంగ్రెస్ ఓబిసి సెల్,మైనారిటీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు వద్దేబోయిన నరసింహరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు రబ్బాని,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లాకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, పల్లెబోయిన భారతి చంద్రం, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఉప్పాద్యక్షులు ఎండ్ పాషా , జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,నగర ఓబిసి సెల్,మైనారిటీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ ఖైజర్ అబ్బాస్ బేగ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ముదుముంతల గంగరాజు యాదవ్, మద్దినేని రమేష్ ,బోయిన వేణు, బచ్చలికూర నాగ, జెరిపోతుల అంజనీ కుమార్,నాయకులు గడ్డం వెంకటయ్య, నూకారపు వేంకటేశ్వరరావు, సంపటం నరసింహరావు, జహీర్ భాయ్,మందపల్లి నాగమణి, చిత్రవరపు నారాయణమ్మ,గంధం సీతామహాలక్ష్మి, చల్లా ప్రతిభారెడ్డి, తోట దమయంతి,మహమూద్, చంద్రిక, జ్యోతి, సుజాత, షేక్ పాషా, రజి,బండి నాగేశ్వరరావు, యాసబోయిన శ్రీశైలం, భూక్యా సురేష్ నాయక్, కమతం రామక్రిష్ణ, కందుల శ్రీనివాస్, అక్కినేని పూర్ణచంద్రరావు, బడేమియా, జాని,కృష్ణయ్య,లాల్ సింగ్, పర్వత శ్రీనివాస్, ముజాహిద్దీన్, బెజ్జం గంగాధర్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### పాల్గొన్న సివిల్, శ్రీనివాస్ యాదవ్



తలకొండపల్లి (**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి మరియు గాంధీ విగ్రహం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సివిల్,శ్రీనివాస్ యాదవ్ గ్రామ పెద్దలు హాజరయ్యారు. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సత్యం,అహింస మార్గాలే ఆయుధంగా దేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జరుపుకోవడం సంతోషంగా ఉంది అ మహాత్ముని బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం సివిల్,శ్రీనివాస్ యాదవ్ గ్రామపంచాయతీ సిబ్బందిని గాంధీ జయంతి సందర్భంగా సన్మానించారు... ఈ కార్యక్రమంలో ఏ పి ఓ రఘు, కార్యదర్శి శరత్ కుమార్, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కూన రవి,మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,మాజీఎంపీటీసీ అంబాజీ,మాజీ ఉప్ప సర్పంచ్ అజీజ్,నాయకులు నరేందర్ గౌడ్, కూన శ్రీను,విజయ్ కుమార్,విష్ణువర్దన్ యాదవ్,యాదయ్య,వెంకట్ రెడ్డి,శ్రీరామ్,పెంటయ్య గౌడ్,అబ్బాస్,అశోక్ గుప్తా,అరిఫ్,రాజేందర్ రెడ్డి,రాజు,కృష్ణయ్య గౌడ్, పరంధాములు,శ్రీను,లింగం, సాయి,విష్ణు, రవి,మల్లేష్,ఇస్మాయిల్,రవిఅంగన్వాడీటీచర్లు,ఆశవర్కర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## పొట్టి శ్రీరాములు పేరు మార్పును ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి




రాథోడ్ **(నేటి శుభోదయ):** బోనకల్ , అక్టోబర్ 02 :- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరుని మార్చి సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలుగు మాట్లాడే వారి కొరకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావాలని 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి విజయం సాధించారని. మన తెలుగువారి కొరకు ప్రాణత్యాగం చేసిన మహానుభావుడు పేరును మార్చటం ప్రభుత్వానికి ఎంతవరకు సమంజసం అని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని ప్రతాప్ రెడ్డి కి మిగతా యూనివర్సిటీలకు ఆ పేరు పెట్టుకోవాలని ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.బుధవారం తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ కు బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం వినతిపత్రాన్ని అందజేశారు. వినత పత్రం అందజేసిన వారిలో మండల ఆర్యడలవైశ్య సంఘం అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు, గుర్రం నరేష్, రాయపూడి శ్రీనివాస్, పల్లపోతు వెంకట గోపాలరావు, బచ్చు వెంకటేశ్వరరావు, కలవల బాబు, తెల్లాకుల శ్రీనివాస్ చవట మధు ఉన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా శాంతినిలయంలో పండ్లు పంపిణీ



రాథోడ్**(నేటి శుభోదయ):** బోనకల్ , అక్టోబర్ 02 :- మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను బోనకల్ మండల కేంద్రం లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక శాంతి నిలయం వికలాంగుల ఆశ్రమంలో వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు, గుర్రం నరేష్, చవట మధు, బచ్చు వెంకటేశ్వరరావు, పల్లపోతు వెంకట గోపాలరావు, కలవల బాబు, రాయపూడి శ్రీనివాస్, తెల్లాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

రాథోడ్ **(నేటి శుభోదయ):** బోనకల్, అక్టోబర్ 02 :- మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం





ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చేడే వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు, టిడిపి మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన సభలో చింతలచెరువు కోటేశ్వరావు, చెడే వెంకటేశ్వరరావు, బానోత్ కొండ, తెల్లాకుల శ్రీనివాస్ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ అనుసరించిన విధానాల గురించి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గుర్రం పూర్ణచంద్రరావు, చెన్న సుధీర్ ,కటకం శ్రీనివాస్, వెచ్చ సీతారాములు, బోనకల్ మాజీ సర్పంచ్ సైదా నాయక్, పల్లపోతు గోపి, రంగా జనార్దన్, కలవల బాబు, బచ్చు వెంకటేశ్వరరావు, రాయపూడి శ్రీనివాస్, చవట మధు, ఇమ్మడిశెట్టి రాము, చుండూరి శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, పుల్లఖండం శ్రీను,ఉప్పర శ్రీను, ఏసుపోగు బాబు, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పూలతో గాంధీ గారికి నివాళులర్పించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు....



### పాల్గొన్న డోకూరు ప్రభాకర్ రెడ్డి

తలకొండపల్లి**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో గాంధీ జయంతి ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి విచ్చేసి మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎమ్ డి అజీమ్,డిసిసి జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ చంద్రధన గ్రామ మాజీ ఎంపీటీసీ రాములు,యాదగిరి,ప్రవీణ్ రెడ్డి,మల్లేష్, నూకం శేఖర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళలపై దాడులు అరికట్టాలి

### బండి పద్మ. ఐద్వా జిల్లా అధ్యక్షులు



రాథోడ్**(నేటి శుభోదయ):** ఐద్వా అఖిల భారత మహిళా ప్రజాతంత్ర సంఘం మధిర మండల పట్టణ మహాసభ స్థానిక బోడెపుడే భవన్ నందు సాగి వెంకట రామ అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు బండి పద్మ మాట్లాడుతూ దేశంలో నిత్యం మహిళలపై హింస జరుగుతుందని దానిని అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు మహిళలకు పని ప్రదేశంలో కుటుంబంలో బహిరంగ ప్రదేశాలలో వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి పనిలోనూ మహిళలు ఉన్నప్పటికీ మహిళా శ్రమ పట్ల వివక్ష చూపించడం సరైనది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ జిల్లా నాయకులు పయ్యావుల ప్రభావతి కొల్లేటి అరుణ గౌరరాజు ధనలక్ష్మి తేజావత్ వజ్రమ్మ మరియు ఇతర నాయకులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం మధిర మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఐద్వా మధిర మండల అధ్యక్ష కార్యదర్శులుగా తేజావత్ వజ్రమ్మ గౌరరాజు ధనలక్ష్మి ఉపాధ్యక్షులుగా బంక ఏసు మనీబీ మల్ల శివ రాజేశ్వరి చిర్రా ధనలక్ష్మి షేక్ పుష్పలత, కొప్పుల రమాదేవి, అరె గల సుజాత, నల్లబోతులమని వల్లరపు పద్మ, రమణ కనకపుడి ధనలక్ష్మి రమా లక్ష్మి ఇందిరా మరియు ఇతరులు మండల కమిటీగా ఎన్నికయ్యారు.



# రామగుండం పోలీస్ కమిషనరేట్ దసరా పండుగకి ఉరికెళ్తున్నారా...

## జాగ్రత్త..... పోలీస్ వారి సూచనలు పాటించండి.... రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్...

పెద్దపల్లి, మంథని **(నేటి శుభోదయ):** దసరా పండుగకి ఊరేళుతున్నారా... జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్, ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. స్వీయ రక్షణ కు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది... 1000 రూపాయల సిసి కెమెరా లక్షల విలువ చేసే ఆస్తులను కాపాడుతుంది అని కమిషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయాల్ 100 కి సమాచారం అందించాలి. దసరా పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ, ఆపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గారు ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.




### ప్రజలకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసుల సూచనలు:

ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఇతరులకు అందుబాటులో ఉంచరాదు. తమతో పాటే తీసుకెళ్లాలి. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా వీల్స్ లాక్ తో, చైన్స్ తో పోల్స్, చెట్లకు లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను,వారి మొబైల్ నంబర్స్, ఆధార్ కార్డు డీటెయిల్స్ వారి గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా పనిలో నియమించుకోవాలి.మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. 1000 రూపాయలకు ఆన్లైన్లో సీసీ కెమెరాలు లభిస్తున్నాయి అవి ఏర్పాటు చేసుకోవడం వలన లక్షల రూపాయల విలువైన ఆస్తులకు రక్షణ ఉంటుంది. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలెన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కార్టెన్ వేయాలి. ఇంటిముందు, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100 నంబర్ కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతున్నదని సీపీ తెలిపారు.

## ఖమ్మం నగరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



ఖమ్మం**(నేటి శుభోదయ):** మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీచౌక్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ గారి నేర్పిన అహింస



సిద్ధాంతంతో మనమందరం ముందుకు వెళ్లాలని దురదృష్టవశాత్తు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు అహింసను మరిచిపోయి హింస మార్గంలో ప్రయాణిస్తూ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని కావున ప్రతి ఒక్కరూ మాత్మ గాంధీ ప్రపంచానికి చాటిన అహింసను పాటించి సుఖశాంతులతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో



గౌరవ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణమూర్తి , కార్యవర్గం సభ్యులు మాశెట్టి వరప్రసాద్ , రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం , ఊటూరి లక్ష్మీనరసింహారావు , ఎదమ కంటి రామారావు , కూరా శ్రీనివాస్ , బూర్లె పుల్లారావు , విన్నమూరి , వెంకట సుబ్బారావు , గెల్లా కృష్ణవేణి , కొదుమూరి జగన్నాధం , కాజా వెంకటేశ్వరరావు , ఎర్రం రామకృష్ణ , కొదుమూరి భద్రయ్య , బుర్లె లక్ష్మీనారాయణ , నకరికంటి సతీష్ , కుమ్మరకుంట్ల శ్రీనివాస్ , నాళ్ళ సత్యం బాబు తదితరులు పాల్గొన్నారు .

## ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి స్వాగతం పలికిన మంత్రులు, ఎంఎల్ఏ లు



(కూకట్పల్లి) ప్రతినిధి,(సాధనాల వీరేంద్ర) (నేటి శుభోదయ): మచిలీపట్నం టిటిడి కళ్యాణ మండపంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి స్వాగతం పలికిన మంత్రులు, ఎంఎల్ఏ లు వారితో పాటు పామర్రు నియోజకవర్గ ఎంఎల్ఏ వర్ల కుమార్ రాజా గారు.

## అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స తీసుకుంటున్నా ఈయనకు వృద్ధాప్య పెన్షన్ అందించడం జరిగింది



పాలూరి వి.ఎ.వరప్రసాద్ **(నేటి శుభోదయ):** ఉయ్యూరు నగర పంచాయతీ ఒకటో వార్డుకు చెందిన ఆరేపల్లి గౌతు కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మంగళగిరిలోని ఎయిమ్స్ హాస్పటల్లో చికిత్స తీసుకుంటున్నాడు. ఈయనకు వృద్ధాప్య పెన్షన్ అందించడానికి ఒకటవ సచివాలయ అడ్మిన్ దినేష్ గారు స్వయంగా తన సొంత ఖర్చులతో మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆరేపల్లి గౌతుకు పెన్షన్ డబ్బులు అందించడం జరిగింది.. దినేష్ గారు మీ సేవ అభినందనీయం .

## తలకొండపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గాంధీ జయంతి



తలకొండపల్లి**(నేటి శుభోదయ):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో సత్యం, అహింస మార్గాలే ఆయుధంగా దేశానికి స్వతంత్రం సాధించిన మహాత్ముడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని గ్రామపంచాయతీ సెక్రెటరీ సత్యం ఆధ్వర్యంలో గ్రామసభ నివసించడం జరిగింది. ముఖ్య అతిథులు ఎంపీడీవో కె శ్రీకాంత్ ఎస్సై శ్రీకాంత్, తలకొండపల్లి మండల కేంద్రంలో సీసీ కెమెరాల గురించి గ్రామ పెద్దలందరు ఆర్థికంగా డొనేషన్ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఉప సర్పంచ్ అన్ని రాజకీయ పార్టీ నాయకులు ఎమ్మార్పీఎస్, మహిళా సంఘాలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కోనేరు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్, అక్టోబర్ 02 (నేటి శుభోదయ): మహాలయ అమావాస్య సందర్భంగా కొత్తగూడెం పట్టణం బస్టాండ్ సెంటర్, రైల్వే స్టేషన్ లో వర్తక సంఘం, మార్వాడి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన మహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని)ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు , జే.వి.ఎస్ చౌదరి ,2వ వార్డు కౌన్సిలర్ ఎస్కే మసూద్,చుంచుపల్లి మండల అధ్యక్షుడు అంతోటి పాల్ ,సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, పల్లపోతు శ్రీనివాసు,అల్లి వినయ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ సధవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని

### నేత్రదానం మహాదానం

### రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయ్ భాస్కర్






వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్ (నేటి శుభోదయం)అక్టోబర్ 2:-నేత్రదానం మహాధానం, రాజ మహేంద్రవరం గౌతమి నేత్రాలయం సేవలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని రంపచోడవరం,నియోజకవర్గ శాసన సభ్యురాలు,మిరియాల శిరీషాదేవి,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు విజయ్ భాస్కర్,ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం,దేవీపట్నం మండల జనసేన పార్టీ నాయకులు సేవా దృక్పథంతో,ఎన్డీయే కూటమి పార్టీల నాయకుల సమన్వయంతో రాజమహేంద్రవరం,వారి గౌతమి నేత్రాలయం హాస్పిటల్ వారి వైద్య సిబ్బందితో దేవీపట్నం మండలంలో మెగా మెడికల్ క్యాంపును రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్,ప్రారంభించారు.



ఈసందర్భంగా శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, మాట్లాడుతూ,అందరికీ మహాత్మగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ,జన సైనికులు,తెలుగుదేశం పార్టీ,భారతీయ జనతాపార్టీ, జనసేన పార్టీల,వారితో





సమన్వయం చేసుకుని ఏర్పాటు చేసిన, ఈమెగా మెడికల్ క్యాంపు ఉపయోగించుకొవాలని విజ్ఞప్తి చేశారు.పేద ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించే,ఈవైద్య శిబిరంలో ప్రతీ ఒక్కరూ ఉపయోగించుకొవాలని సూచించారు.గౌతమి నేత్రాలయంద్వారా ఎంతోమందికి లబ్ది చేకూరిందని,వారన్నారు. ఈసదవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజల్ని ఉద్దేశించి,కోరారు.ఈ కార్యక్రమంలో దేవీపట్నంమండల ప్రజలు,ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులు,ఎన్డీయే కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## జాతిపితకు ఘన నివాళులు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**(నేటి శుభోదయ):** సంపద, కీర్తి, వైభవోపేతమైన జీవితం ఇవేవీ మానవతకు సార్థకత కలిగించేవి కావు! సొంతానికి బతికే మానవమాత్రులు అనేకమంది ఉంటారు ! బహు కొద్దిమందే సమాజం కోసం బతుకును తీర్చిదిద్దుకుంటారు! మానవాళి సౌభాగ్యం కోసమే జీవితయాత్ర సాగించిన మహనీయులు మహాత్మా గాంధి ! గాంధీజీ భారతీయ ఆత్మకు దర్పణం ! బుద్ధుడు, జైన ముని, రూసో, అబ్రహాం లింకన్ ఇలా ఎందరో ఒక్కటై రూపుగొన్న మహా మానవుడు గాంధీజీ ! రాజకీయం అంటే, అధికార తంత్రంగా కనిపిస్తున్న కాలమిది ! ఈ పరిస్థితుల్లో ఆయన ప్రవచించి ఆచరణకు తెచ్చిన సేవ, సాంఘిక, ఆర్థిక వికాస కల్పన, నీతి, నిరాడంబరత, ఉదాత్త రాజకీయం అనేవి నేటి సమాజానికి ఎంతో అవసరం ! అకారణంగా మనుషుల్ని ద్వేషించే సంస్కృతి విడనాడి ప్రేమించే సంస్కృతిని అలవాటుగా మార్చుకోవడమే మన జాతి పిత కు మనం ఇచ్చే ఘన నివాళి.

## ఘనంగా బాపూజీ వేడుకలు



ముత్తారం మండల ప్రతినిది**(నేటి శుభోదయ):** ముత్తారం మండలం లక్కారం గ్రామ పంచాయతీ లో గాంధీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ వీరలక్ష్మి మరియు సెక్రటరీ బద్రు నాయక్ లు గాంధీజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లక్కారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మాదాసి శ్రీకాంత్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మ గాంధీ అహింస మార్గం ద్వారానే మనకు స్వాతంత్ర్యం తీసుకొచ్చారని ప్రజలందరూ అహింస మార్గంలో నడుస్తూ శాంతి సామరస్యలతో ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం గ్రామ సమస్యలపైన వీరలక్ష్మి మరియు బద్రునాయక్ లుగ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబును వైసిపి నేతలు విమర్శించటం సిగ్గుచేటు...

వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వాన్ని పేరు తెచ్చుకుంది....

జగన్ ఐదేళ్ల పాలనలో అప్పుల ఊబిలోకి నెట్టాడు..

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్...



**అమరావతి (నేటి శుభోదయ):** తిరుమల లో కల్తీ నెయ్యి వ్యవహారం బయట పెట్టడం తప్పేమీ లేదని కోట్లాదిమంది భక్తుల ప్రతినిధిగా చంద్రబాబు ఆ ప్రకటన చేశారని దీన్ని వైసీపీ నేతలు కొందరు పిచ్చి కుక్కలా విమర్శిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు అమరావతిలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల లో వ్యవస్థలన్నీ సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని అప్పుల అప్పుల ఊబిలోకి నెట్టారని చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక వంద రోజుల్లో మంచి ప్రభుత్వంలా తీర్చిదిద్దారని ఆయన తెలిపారు ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మంచి ప్రభుత్వమని ప్రజలు చెప్పుకోవడం హర్షనీయమని ఆయన తెలిపారు రాష్ట్రము 100 రోజులు పరిపాలనలో చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని దీపావళి సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు మహిళలకు గ్యాస్ సిలిండర్ అన్న గిఫ్ట్ గా ఇస్తున్నారని ఇస్తామని చంద్రబాబు ప్రకటించటం పట్ల మహిళల్లో ఆనందం కనిపిస్తుందని ఆయన తెలిపారు చంద్రబాబును విమర్శించే స్థాయి విజయసాయిరెడ్డి రోజా అంబటిలకు లేదని ఆయన తెలిపారు. పేదలకు 4 వేలు పెన్షన్ పెంచిన ఘనత తమ కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కొక్కటిగా అమల్లోకి చేస్తున్నారని ఆయన తెలిపారు రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ తెరిచి పేదవాళ్లకు ఐదు రూపాయలు భోజనం పెడుతున్న తమ ప్రభుత్వంపై వైసీపీ నేతలు విష ప్రచారం చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు పేదలకు అండగా పేదలకు సేవ చేయడమే చంద్రబాబు దేయమని ఆయన కొనియాడారు ఇటీవల విజయవాడలో వరదల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పది రోజులు విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో ఉంటూ. బాధితులకు అండగా నిలిచారని 10 రోజులు నిద్రాహారాలు లేకుండా బాధితులను ఆదుకుంటూ. బాధితులకు కావలసిన సౌకర్యాలను కల్పించిన చరిత్ర చంద్రబాబు దేనిని ఆయన తెలిపారు తమ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని. చాతలా ప్రభుత్వాన్ని ఆయన కొనియాడారు

# ముత్తారం లో గాంధీ జయంతి వేడుకలు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో వేడుకలు



ముత్తారం మండల ప్రతినిధి**(నేటి శుభోదయ):** ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డ బాలాజీ మాట్లాడుతు...... ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన గాంధీజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం పట్టుదలతో నిలబడి ఆచరించి భారతదేశం లోనే కాకుండా ప్రపంచ చరిత్రలో తనదైన ముద్ర వేశారన్నారు, మహెూన్నత వ్యక్తి మహనీయుడు అయిన బాపూజీ చూపిన సత్యం అహింస మార్గాలు బావి తరాలకు బంగారు బాటలుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెడీసిసి చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, ముత్తారం మండల మహిళ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, బొల్నేని బుచ్చ రావ్,సోషల్ మీడియా మండల ఇంచార్జ్ కోల విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి చంద్రమౌళి,అకోజు అశోక్,తీగల సత్యనారాయణ రావు,డాక్టర్ రాజయ్య,పర్స శ్రీనివాస్,లక్కం ప్రభాకర్,మీనుగు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...



ముత్తారం మండల ప్రతినిధి**(నేటి శుభోదయ):** ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూటి రఫీ తండ్రి తూటి బుచ్చయ్య మరణించగా వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్రావు,కే డి సి సి చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బియ్యని శివకుమార్,కిసాన్ సేల్ మండలాధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కోల విజయ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్నే ని బుచ్చంరావు,ఆల్గం సంపత్, జక్కుల రమేష్,దాసరి చంద్రమౌళి, వెల్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,లక్కం ప్రభాకర్,సల్ల సది, మల్యాల బాలు,మధురకవి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు



ముత్తారం మండల ప్రతినిది**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇవ్వాలని ప్రతిష్టాత్మకంగా ఈ పథకం చేపట్టారు. ఈ సందర్భంగా మొదటగా 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాలను పైలట్ ప్రాజెక్ట్ గా చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మంథని నియోజకవర్గం లోని ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామాన్ని హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ఇంటింటికి పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. దర్యాపూర్ గ్రామ ఎంపికకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు దర్యాపుర్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## బతుకమ్మ వేడుకలలో మహిళ మృతి



**ముత్తారం మండల ప్రతినిధి(నేటి శుభోదయ): పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామం నివాసి మాదాసి స్వరూప, వయస్సు (45) బతుకమ్మ ఆడుకుంటూ గుండెపోటుతో మృతి చెందింది. ఊరంతా పండుగ వాతావరణం లో ఉండగా ఈ సంఘటన జరగడంతో పక్కనున్న మహిళలు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యారు . స్వరూప మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై విలపిస్తున్నారు.**

## గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలి.....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.....



పెద్దపల్లి, మంథని **(నేటి శుభోదయ):** మంథని పట్టణంలో గల మాతా శిశు ఆరోగ్య కేంద్రం ను బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు . ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ ఆరా తీశారు. ప్రతిరోజు ఆసుపత్రికి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య, ఆపరేషన్ థియేటర్లో పని తీరు తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం ల ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీని ట్రాక్ చేయాలని, ప్రసవాల సంఖ్య పెంచాలని,ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా మ్యాప్ చేసుకోవాలని, ప్రసవానికి దగ్గర ఉన్న గర్భిణీ స్త్రీలను ఆశా కార్యకర్తలు రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంథని మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ద్వారా గర్భిణీ స్త్రీలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. మాతా శిశు హాస్పిటల్ కేంద్రానికి కృషియల్ బ్యాలెన్స్ నుండి మంజూరు ఐనా ప్రహరి గోడ నిర్మాణానికి 36 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఈ పనులను నాణ్యత పూర్వకంగా సకలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో మంథని ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టిస్తే పిడి యాక్ట్ నమోదు చేస్తాం

: రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ ఐపీఎస్.

సోషల్ మీడియాలో పోస్టులపై రామగుండము కమీషనరేట్ పోలీసుల నిఘా..

రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన, ఫ్వార్వార్డ్ చేసిన జైలుకే : పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్.

పెద్దపలి**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషణరేట్ పరిధిలో చట్ట విరుద్ధంగా మారణాయుధాలతో ఉన్న ఫోటోలను సోషల్ మీడియా ప్రొఫైల్ డిపి పెట్టడం నేరం. సామాజిక మాధ్యమాల్లో చట్టవ్యతిరేక పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా ఉంటుంది. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని పోలీస్ కమీషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ..... రామగుండము పోలీస్ కమీషనరేట్ లో కొంతమంది ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సాప్, యూట్యూబ్, ఇతర సోషల్ మీడియాలను వేదికగా కొందరు వివిధ రాజకీయ నేతలను టార్గెట్‌గా చేసుకుని కొందరు, దేవుళ్ళకు సంబంధించి కొందరు, ఓ మతాన్ని లేదా మతానికి సంబంధించిన ప్రముఖుల్ని టార్గెట్‌గా చేసుకుని మరికొందరు పోస్టులు పెడుతున్నారు. కొంతమంది వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసుకుని ప్రతి గ్రూపులలో ప్రజలను ధర్నాలు, రాస్తారోకోలు, గొడవలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే విధంగా గుమ్మికుడి వర్గ పోరును రెచ్చగొట్టే విధంగా సందేశాలు పంపడం వంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఓ వర్గాన్ని, వ్యక్తులను కించపరుస్తూ పోస్ట్ చేసినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రీతిలో పుకార్లు ప్రచారం చేసినా జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాంటి వారికి జైలు శిక్ష, జరిమానాతోపాటు కేసు తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు, వచ్చిన పోస్టులను ఫార్వర్డ్ చేసేముందు అవి నిజమా కాదా అని ఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా మత ఘర్షణల కలిగేలాగా, లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించే వారిపై, మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని , లేనిపోని అబద్ధపు పుకార్లను సృష్టించె వారిపై 24×7 నిరంతరం రామగుండము పోలీస్ కమీషనరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్ ద్వారా సోషల్ మీడియా పోస్ట్ లపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది. కొందరు డిపి అడ్రస్ లు మార్చి ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతమంది వారి వ్యక్తిగత సోషల్ మీడియా ప్రొఫైల్ డిపిలుగా చట్ట విరుద్ధంగా మారణాయుధాలతో కూడిన ఫోటోలను పెట్టుకోవడం జరుగుతుందని వాటిని వెంటనే తొలగించాలని అని సీపీ ఎం శ్రీనివాస్ హెచ్చరించారు.

# ఘనంగా గాంధీ జయంతి



కెశంపేట్**(నేటి శుభోదయ):** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. రఘుపతి రాఘవ రాజారాం పతితపావన సీతారాం ఈశ్వర్ అల్లా తేరేనాం సబకోసన్మతి దే భగవాన్,భేదాలన్నీ మరచి,మోసంద్వేషం విడిచి మనిషి మనిషిగా బ్రతకాలి ఏనాడూ నీతికి నిలవాలి బాపూ... ఈ కమ్మని వరమే మాకివ్వు అవినీతిని గెలిచే బలమివ్వు.. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ లక్ష్మమ్మ, మాజీ ఉప సర్పంచ్ తైద పర్వతాలు, గ్రామ ప్రత్యేక అధికారి రమాదేవి, కోడూరు రాములు ,నాయకులు రవీందర్ గౌడ్, కోడూరు నరసింహులు, జైపాల్ రెడ్డి, మోటే బిక్షపతి, కోడిగంటి జంగయ్య, కడుపు మల్లయ్య, సోంటే ఎల్లయ్య, చాకలి వెంకటేష్, మాల మల్లేష్, ధన్య ఐలయ్య, కడుపు బిక్షపతి, జలీల్ పాషా, ఖాజా పాషా, మోటే రమేష్, బైరా మోని తిరుపతయ్య, మోటె శివకుమార్, సిహెచ్ రమేష్, చెట్టేమోని నరసింహ, అంగన్వాడీ టీచర్లు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక 51వ డివిజన్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ఖమ్మం **(నేటి శుభోదయ):** స్థానిక 51వ డివిజన్ హనుమాన్ శ్రీ రామచంద్ర గుడి వద్ద 51వ డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది రమా వీరభద్రం మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఈ బతుకమ్మ పండుగను పెద్ద ఎత్తున జరుపుకోవడం జరుగుతుందని 500 నుంచి 1000 మందిని నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఖమ్మం ప్రజలకు డివిజన్ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు

## కొత్తపేటలో గాంధీ జయంతి వేడుకలు



**కేశంపేట్(నేటి శుభోదయ): కెశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్, ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి జగన్,వార్డ్ సభ్యులు జగన్ రెడ్డి, కృష్ణ, నాయకులు లక్మయ్య, శంకర్, ఉస్మాన్, ఏఎన్ఎం పార్వతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ వాహెద్ తదితరులు పాల్గొన్నారు.**

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు



ఖమ్మం**(నేటి శుభోదయ):** నగరంలో 56వ డివిజన్ విజయనగర్ కాలనీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు . స్థానిక మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో వచ్చి బతుకమ్మ పాటల తో కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కార్పొరేటర్ పైడపల్లి రోహిణి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్ , శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం చైర్మన్ పనిభట్ల రామలింగయ్య సిద్ధాంతి , సహాయ కార్యదర్శి చంద్ర వీరభద్రరావు , కాంతారావు , ఉష , జ్యోతి , భావన , శ్రీలత , పద్మ తదితరులు పాల్గొన్నారు .

## స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి బతుకమ్మ వేడుకలు



సికింద్రాబాద్ జిల్లా **(నేటి శుభోదయ):** సికింద్రాబాద్ జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ జయంతి, 120 లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సికింద్రాబాద్ ఎంజి రోడ్డులో గల గాంధీ విగ్రహానికి నివాళులర్పించి అక్కడి నుండి పార్క్ లేన్, ప్లాజా చౌరస్తాల మీదుగా సర్దార్ పటేల్ రోడ్డు లో గల జిల్లా కార్యాలయం వరకు శాంతి ర్యాలీని నిర్వహించారు. అనంతరం సర్వమత ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంగా తయారు చేసిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకోగా బతుకమ్మలను ఒకచోట చేర్చి విద్యార్థులు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడి సమీపంలోని నీళ్ల ట్యాంకులో వాటిని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో జిల్లా చీఫ్ కమిషనర్ కె.వి దేవదత్, ఉపాధ్యక్షులు పి ఎల్ శ్రీనివాస్, మనోజ్ కుమార్, కార్యదర్శి కె రమేష్ చందర్, కోశాధికారి రాజశేఖర్ రెడ్డి, అడల్ట్ రిసోర్స్ కమిషనర్ మెహర్నోస్ బటేనా, రోవర్ స్ జిల్లా కమిషనర్ విష్ణు ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ గోరినాథ్, గైడ్స్ ట్రైనింగ్ కమిషనర్ ఇంధుమతిలతో పాటు పలువురు స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు, రోవర్స్, రేంజర్స్, స్కౌట్స్, గైడ్స్ పాల్గొన్నారు



## రామ్ నగర్ లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**(నేటి శుభోదయ):** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రామ్ నగర్ లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు వినాయక మండపాల వద్ద, పోచమ్మ గుడి వద్ద మొదలయ్యాయి. మహిళలు బతుకమ్మలు పేర్చి పోచమ్మ గుడి వద్ద ప్రతిష్టించి పిల్లలు మహిళలు అందరూ కలిసి ఆట,పాటలతో, చుట్టూ తిరుగుతూ, కోలాటాలు ఆడుతూ, చిన్న బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తెలంగాణలో మహిళలు జరుపుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ. గుమ్మడి పువ్వు, గుణకపువ్వు, తంగేడు పువ్వు,బంతి పువ్వులు,రకరకాల పూలను సేకరించి పేర్చి మధ్యలో గౌరమ్మను పెట్టి పూజిస్తూ తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా వేడుకలు జరుపుకుంటారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటారు.ఇలా తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పూలను పూజిస్తూ పండుగ వేడుకలు జరుపుకోవడం ఒక ప్రత్యేకత.

## ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న

### మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్ అక్టోబర్ 02 (నేటి శుభోదయ):కొత్తగూడెం మున్సిపాలిటీలోని రామవరం ఆరవ వార్డులో మొదటిరోజు ఎంగిలి బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి,వార్డు మహిళలు పాల్గొన్నారు.

## ఇంద్ర కీలాద్రిపై రేపటి నుంచి దసరా ఉత్సవాలు



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): విజయవాడ : ఉత్సవాలు ముగిసే వరకూ అంతరాలయ దర్శనాలు రద్దు ఈ పది రోజులు పది అవతారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు ఈ ఏడాది లేజర్‌షో కృష్ణమ్మకు హారతి ఏర్పాటు చేశాం ఉత్సవాలకు 15 లక్షల మంది వరకూ వస్తారని అంచనా ప్రతిరోజూ 9 గంటలకు చండియాగం 12వ తేదీన తెప్పోత్సవం, పూర్ణాహుతి నగరంలోని పలు ప్రాంతాల్లో 300, 500 దర్శన టికెట్ల విక్రయం కొండపై గణపతి ఆలయం దగ్గర సమాచార కేంద్రం ఏర్పాటు మరింత సమాచారం కోసం అందుబాటులోకి దసరా మహోత్సవం 2024 యాప్ ఉందని విజయవాడ దుర్గ గుడి ఈఓ రామారావు తెలిపారు.

## దేశ వ్యాప్తంగా ఎస్ బీఐ నుంచి కొత్తగా మరో 600 శాఖలు!




విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా కొత్తగా మరో 600 శాఖలను ప్రారంభించనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే వీటిని తెరవనున్నట్లు బ్యాంక్ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలు, పెద్ద రెసిడెన్షియల్ టౌన్ షిప్పుల్లో వీటిని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఎస్ బీఐ కి ప్రస్తుతం 22,542 బ్రాంచులు, 65 వేల ఏటీఎంలు, 85 వేల బిజినెస్ కరస్పాండెట్లు ఉన్నాయని ఆయన తెలిపారు.

## పలాస పరిధిలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): శ్రీకాకుళం జిల్లా పలాస ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఇన్ఛార్జ్ సిఐ గిరిబాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం విధానంపై ఆయన వివరించారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో (7), పలాస రూరల్ పరిధిలో (3), వజ్రపు కొత్తూరు మండలాల పరిధిలో(5) ప్రభుత్వ దుకాణాలు ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులు కోరడమైనది అని తెలిపారు. ఉత్సాహం కలిగిన వారు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాసుదారుడు రూ. 2 లక్షల రుసుము చెల్లించాలని.. ఈనెల 11న జిల్లా కేంద్రంలో లాటరీ విధానంలో మద్యం షాపులు కేటాయిస్తామని ఆయన తెలిపారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

### సంఘమేశ్వర దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు





వి.ఆర్.పురం,ప్రతినిధి (నేటి శుభోదయ)అక్టోబర్ 2:-వి.ఆర్.పురం,మండలంలోని వడ్డిగూడెం, గ్రామంలో సుమారు 150 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బీరక సూర్య ప్రకాస్ రావు,మాట్లాడుతూ ఓం శ్రీ కాశీవిశ్వేశ్వర నిత్య అన్నదాన సేవాసమితి,రాజమండ్రి వారిచే ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. బియ్యం, కందిపప్పు,నూనె పాకెట్,ఉల్లిపాయలు, బంగాల దుంపలు,పంచామన్నారు.అనంతరం జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ అనుబంధ విభాగాలతో మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక వ్యాఖ్యలు



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): 4 నెలల్లో ప్రభుత్వంపై తీవ్రవ్యతిరేకత వచ్చింది-జగన్ చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు రాష్ట్రంలో రెడ్‌బుక్ పరిపాలన కొనసాగుతోంది-జగన్ సమస్యలను డైవర్ట్ చేయడానికే తెరపైకి కొత్త అంశాలు వీళ్ల పనులతో దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారు.పార్టీ బాగుంటేనే మనం అంతా బాగుంటాం క్షేత్రస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తాం. ప్రజల తరపున పోరాటాల్లో చురుగ్గా ఉండాలని మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు.

## ఈ నెల 10వ తేదీన ఏపీ కేబినెట్ భేటీ..



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఉచితంగా మూడు సిలిండర్ల పంపిణీతో పాలు పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం.. చెత్త పన్ను రద్దుకు ఆమోదం తెలపనున్న ఏపీ మంత్రివర్గం.. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు పై మంత్రి వర్గంలో చర్చించే ఛాన్స్.. అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలపై కేబినెట్ లో కీలక చర్చ జరిగే అవకాశం..

# పాతపట్నం నియోజకవర్గంలో బాబాయ్ - అబ్బాయ్ ల పర్యటన

### కేంద్ర, రాష్ట్ర మంత్రులకు గజమాలతో ఆహ్వానం చేసిన ఎంజీఆర్ శ్రేణులు ప్రధానమంత్రి జన్మాన్ హాస్టల్ బిల్డింగ్ ను ప్రారంభించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెనాయుడు







విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): పాతపట్నం నియోజకవర్గ కేంద్రానికి మంత్రి పదవులు చేపట్టాక కేంద్ర మంత్రివర్యులు శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు,రాష్ట్ర మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు మొట్ట మెదటి సారిగా వస్తున్న సందర్భంగా శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ధనుపురం గ్రామం నుంచి పాతపట్నం అల్ ఆంధ్ర రోడ్ వరకు బారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు, కూటమి మిత్ర పక్ష నాయకులు హాజరు అయ్యారు. బాబాయ్ - అబ్బాయ్ లకు ఎంజీఆర్ శ్రేణులు గజమాలతో సత్కారం చేశారు. అనంతరం అల్ ఆంధ్ర రోడ్ సమీపంలోగల స్కూల్ ఆవరణలో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో కింజరాపు అచ్చెన్నాయుడు, రామ్ మోహన్ నాయుడు, ఎంజీఆర్ టీడీపీ శ్రేణులును ఉద్దేశించి, సూపర్ సిక్స్ పథకాలు త్వరలో అందచేస్తామని, ప్రసంగించారు. అనంతరం ప్రధానమంత్రి జన్మన్ హాస్టల్ బిల్డింగ్ శంకుస్థాపనను కేంద్ర మంత్రి, మరియు రాష్ట్ర మంత్రి ఇద్దరి చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో పాతపట్నం నియోజకవర్గంలో గల ఐదు మండలాలు కొత్తూరు, పాతపట్నం, మెలియాపుట్టి హిరమండలం, ఎల్.ఎన్ పేట నుంచి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, టీడీపీ అభిమానులు, కూటమి ప్రభుత్వ నాయకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనున్నారు.

## ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమల్లో భాగంగా

### మరో కార్యక్రమాన్ని ప్రకటించిన సీఎం చంద్రబాబు.




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): సంక్రాంతి నుంచి పి -4 కార్యక్రమం అమలు చేయనున్నట్టు వెల్లడి.. సంక్రాంతి రోజున పి -4 కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నా పేదరికం లేని సమాజం ఏర్పాటు చేసే దిశగా పి -4 కార్యక్రమం.. డ్వాక్రా సంఘాల తరహాలో స్వచ్ఛ సేవకుల కోసం ప్రత్యేక గ్రూపులు.. స్వచ్ఛ సేవకుల కుటుంబాలను ఆదుకుంటాం-సీఎం చంద్రబాబు

## ఢిల్లీలో భారీగా డ్రగ్స్ సీజ్, నలుగురు అరెస్ట్..



### రూ.2 వేల కోట్ల విలువైన 560 కిలోల డ్రగ్స్ స్వాధీనం..

విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఢిల్లీ పోలీసులు, ఎన్సీబీ వాళ్ళు ఢిల్లీలో ఇంటర్నేషనల్ డ్రగ్స్ సిండికేట్ ను ఛేధించారు. ప్రముఖ తమిళ నిర్మాత దీని వెనుక ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం ఆయన పరారీలో ఉన్నాడు

## ఏపీలో నేటి నుంచి చెత్త పన్ను రద్దు



### 2029 కల్లా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాకారం కావాలి-సీఎం

విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): రాష్ట్రంలో ఎక్కడా చెత్త పన్ను వసూలు చేయొద్దని అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు కేబినెట్‌లో చెత్తపన్ను రద్దును ఆమోదిస్తాం-సీఎం

## సోనీ బ్రాండ్ అంబాసిడర్ గా రాజమౌళి..




విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): రూ.8,500 కోట్లు టార్గెట్ ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం సోనీ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.8,500 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా చేసుకుంది. 2023-24లో కంపెనీ రూ.6,353 కోట్లు సాధించింది. దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి చేతుల మీదుగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత 2024 బ్రావియా 9, 8, 7, 3 సిరీస్ ను విడుదల చేశారు.ఈ సిరీస్ కు బ్రాండ్ అంబాసిడర్ గా రాజమౌళి వ్యవహరిస్తారని సోనీ కంపెనీ ప్రకటించింది.

## 2000 రూపాయల నోట్ల మీద బిగ్ అప్డేట్

### ప్రజల వద్దనే ఉండిపోయిన రెండు వేల నోట్లు విలువ రూ.7117 కోట్లు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ర్ బీఐ ) అక్టోబర్ మొదటి తేదీన రూ. 2000 నోట్లకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇచ్చింది. 2000 నోట్లు చెలామణి నుండి తీసివేసినప్పటి నుండి, మొత్తం 2000 రూపాయల నోట్లలో 98% శాతం తిరిగి వచ్చాయని తెలిపింది. అయితే ప్రజలు ఇప్పటికీ రూ.7,117 కోట్ల విలువైన నోట్లను ప్రజలు కలిగి ఉన్నారని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

## తిరుమల స్వామి వారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చిన

### పవన్ కళ్యాణ్ కుమార్తె



### తన ఇద్దరి కుమార్తెలతో కలిసి శ్రీవారి దర్శనానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చిన్న కుమార్తె పొలెనా అంజన కొణిదెల తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు. టిటిడి ఉద్యోగులు తీసుకువచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. పొలెనా అంజన మైనర్ అయినందున తండ్రిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు. స్వామి వారి దర్శనం కోసం పవన్ కళ్యాణ్ పెద్ద కుమార్తె ఆద్య కూడా తిరుమలలో ఆయనతోనే ఉన్నది.

## ఏపీలో మెడికల్ పీజీలో సర్వీస్ కోటా పెంపు

### సర్వీస్ కోటా 15% నుంచి 20% శాతానికి పెంపు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో మెడికల్ పీజీ కోర్సుల్లో ఇన్ సర్వీస్ కోటా రిజర్వేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. 15% నుంచి 20 శాతానికి పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. గతంలో 15శాతానికే పరిమితం చేయడంతో పి హెచ్ సి వైద్యులు ఆందోళనకు దిగారు. వారితో చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వం ఇన్సర్వీస్ రిజర్వేషన్ ను క్లినికల్ విభాగంలో 20% శాతానికి పెంచగా, నాన్-క్లినికల్ సీట్లలో రిజర్వేషన్ మాత్రం 30% శాతానికి పరిమితం చేశారు. ఈ ఏడాది నుంచే ఇది అమల్లోకి రానుంది.

## ఏపీలో సాగునీటి సంఘాల ఎన్నికలకు

### త్వరలో షెడ్యూల్ మంత్రి నిమ్మల



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సాగునీటి సంఘాలకు త్వరలో ఎన్నికల షెడ్యూలు విడుదల చేసి, 40 రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో కుంటుపడిన సాగు నీటి సంఘాల వ్యవస్థను పట్టాలకు ఎక్కించాలన్నారు. ఈమేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ తో సహా పలువురు అధికారులతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించడం జరిగింది.

## అరసవిల్లి క్షేత్రంలో రెండో రోజు స్వామి వారిని తాకిన సూర్యకిరణాలు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో శ్రీకాకుళం జిల్లా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి క్షేత్రంలో అద్భుత మైన ఘట్టం ఆవిష్కృతమైంది. రెండో రోజు ఆలయంలోని స్వామి వారి మూలవిరాట్టును సూర్యకిరణాలు తాకాయి. బుధవారం ఉదయం 6:05 గంటలకు సుమారు 6 నిమిషాల పాటు ఈ అద్భుత దృశ్యం భక్తులను కనువిందు చేసింది. ప్రతి ఏటా దక్షిణాయణంలో అక్టోబర్ 1,2 తేదీల్లో స్వామి వారిని సూర్యకిరణాలు తాకుతాయి.అలాగే ఉత్తరాయణంలో మార్చి 9,10వ తేదీల్లో స్వామి వారిని సూర్య కిరణాలు తాకుతాయి.

## పూరీలో ప్రారంభం కానున్న రాధా దామోదర వ్రతాలు



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): పూరీ : రథయాత్ర వేడుకల తరువాత పూరీ శ్రీ క్షేత్రంలో ఈ నెల 14 (ఏకాదశి) నుంచి జగన్నాథుని రాధాదామోదర వ్రతాలు ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు నవంబరు 11 (కార్తిక శుక్ల దశమి) వరకు కొనసాగుతాయి. అనంతరం 12వ తేదీ విజయదశమి నుంచి 15వ తేదీ కార్తిక పౌర్ణమి వరకు పొంచుక వ్రతాలు నిర్వహిస్తారు. ఈ పొంచుక వ్రతాలు చేపట్టే హబిషార్దులు (దీక్షాధారులైన మహిళలు) నెల రోజులు పాటు పూరీ క్షేత్రంలో దైవ సన్నిధిలో నియమ, నిష్టలతో పూజలు చేసుకుంటా ఉంటారు. ఈ వ్రతాలు చేసే మహిళలకు ప్రభుత్వమే ఉచిత వసతి, ప్రసాదాలు, వైద్యం సమకూరుస్తుంది.

## ఏపీలో అనకాపల్లి నగరానికి ఇదో ఆభరణం!



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో చెన్నై-కోల్ కతా నగరాలను కలిపే జాతీయ రహదారి నాలుగు వరుసలుగా ఉండేది. అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు ఆరు వరుసలుగా ఇటీవల దానిని అభివృద్ధి చేశారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో జిల్లా కేంద్రం అనకాపల్లిని ఆనుకుని ఇలా తీర్చిదిద్దారు. పాము మెలికల్లా కనిపించే ఈ డబుల్ ట్రంపెట్ ఇంటర్ ఛేంజ్ కూడలి రాష్ట్రంలో ఇదే మొదటిది కావటం విశేషం.

## శ్రీకాకుళం జిల్లాలో 158 మద్యం దుకాణాలకు అనుమతి

### మద్యం దుకాణం దరఖాస్తు నమోదుకు ఈ నెల 9 ఆఖరు తేదీ

### ఈ నెల 12వ తేదీ విజయదశమి నాడు కొత్త మద్యం షాప్ లు ప్రారంభం



విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): శ్రీకాకుళం జిల్లాలో ప్రైవేటుగా 158 మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చింది. ఈ నెల 9వ తేదీ లోగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. శ్రీకాకుళం,ఆమదాలవలస,రణస్థలం, పొందూరు,నరసన్నపేట, కొత్తూరు, పాతపట్నం,టెక్కలి, కోటబొమ్మాలి, కాశీబుగ్గ, సోంపేట, ఇచ్ఛాపురం లోని ఎక్సైజ్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది. దరఖాస్తులు ఎక్కువ వచ్చిన చోట ఈ నెల 11వ తేదీన శ్రీకాకుళంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో లాటరీ తీయనున్నారు.

## మహాత్మా గాంధీ నాడు నాటిన మొక్క.. నేడు మహా వృక్షం



విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): ఆముదాలవలస : 1942 క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ఉద్యమకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మహాత్మా గాంధీ దేశమంతా తానే స్వయంగా యాత్ర సాగించారు. ఆ యాత్ర లో భాగంగా ఆమదాలవలస మండలంలో దూసి రైల్వేస్టేషన్ కు మహాత్మా గాంధీజీ 1942లో చేరుకున్నారు. అక్కడ రైల్వే స్టేషన్లో స్వాతంత్ర్య సమరయోధులతో కాసేపు స్వాతంత్ర్య కాంక్ష పై గాంధీ మాట్లాడారు. అనంతరం ఒక మర్రి మొక్కను నాటారు. నేడు అది మహావృక్షంగా మారింది. ఈ వృక్షానికి నేడు 82 ఏళ్ల వయసైందని దూసి గ్రామస్థులు చెబుతూ ఇప్పటికీ ఆ వృక్షాన్ని చూస్తే మహాత్మా గాంధీజీనే గుర్తుకు వస్తారని తెలిపారు.

## ఆ కుటుంబం రక్తదాతల కుటుంబం

### అహ్మదాబాద్‌లోని ఒక పటేల్ కుటుంబం అక్షరాల 630 లీటర్ల రక్తాన్ని దానం చేసింది!

విశాఖపట్నం జిల్లా(నేటి శుభోదయ): మానెక్‌బాగ్‌లోని పటేల్ కుటుంబంలో నలుగురు సోదరులు మరియు ఒక సోదరి ఉన్న పెద్ద కుటుంబంలో 27 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో 16 మంది 50 సార్లు కంటే ఎక్కువ రక్తదానం చేశారు, అందులో 100 సార్లు కంటే ఎక్కువ దానం చేసిన నలుగురు శతాధిపతులు కూడా ఉన్నారు! మొత్తంగా, వారు ఇప్పటివరకు 1,400 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఇలా ఈ కుటుంబం ఇంత రక్తాన్ని దానం చేసి ఎంత మంది ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నవారిని కాపాడారో మీరే అర్థం చేసుకోండి...



# చీరలో సన్నజాజి గుబులు రేపే అందం

మోడ్రన్ డే లుక్ లేదా చీరకట్టులో సన్నజాజి సోయగం వాణీ కపూర్ గుబులు రేపే అందాలతో విరుచుకుపడుతుంది. యష్ రాజ్ బ్యానర్ నిర్మించిన వార్ చిత్రంలో హృతిక్ సరసన నటించిన ఈ బ్యూటీ ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు సంతకాలు చేసింది. కొన్ని విదేశీ కంపెనీలు, పలు కార్పొరెట్ బ్రాండ్లతో కోట్లాది రూపాయల విలువ చేసే బిగ్ డీల్స్ ని కుదుర్చుకుంది. దాదాపు పదేళ్ల కెరీర్ రన్ సాగించిన తర్వాత వాణీకి ఈ స్థాయి దక్కింది. ఇటీవల వాణీ వరుస చిత్రాల్లో నటిస్తూ ట్రెండ్ సెట్టర్ గా నిలుస్తోంది. మరోవైపు తనదైన ఫ్యాషన్ సెన్స్ తోను యువతరంలో హాట్ టాపిక్ గా మారుతోంది. ముఖ్యంగా వాణీ ట్రెండీ శారీ లుక్ ఒకటి అంతర్జాలంలో జోరుగా వైరల్ అవుతోంది. జెరీ అంచు ఎల్లో శారీలో వాణి ఎంతో సొగసుగా కనిపించింది. సుమారు ఐదున్నర అడుగుల ఎత్తు ఉండే వాణీ చీరలో ఎంతో అందంగా కనిపిస్తోంది. బెబో కరీనా కంటే రీసెంట్ టైమ్స్ లో బెస్ట్ జీరో సైజ్ బ్యూటీగా వెలిగిపోతోంది. వాణీ అలా కొంగును సరి చేసుకుంటూ అందమైన స్మైలిస్తూ కనిపించింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ప్రస్తుతం మార్వెల్ సినిమాటిక్స్ యూనివర్స్ లో నటించిన ఫవాద్ ఖాన్ తో కలిసి ఓ చిత్రంలో నటించేందుకు వాణీ సిద్ధంగా ఉందని కథనాలొచ్చాయి. అలాగే పాపులర్ పిజ్జా బ్రాండ్ ని ప్రమోట్ చేస్తూ అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తోంది.






# దేవర మూవీ రివ్యూ

## దేవర అదే.. దేవర.

'జనతా గ్యారేజ్' తర్వాత జూనియర్ ఎన్టీఆర్-కొరటాల శివ కలయికలో తెరకెక్కిన క్రేజీ మూవీ ఇది.

'దేవర' మూవీ రివ్యూ

నటీనటులు: జూనియర్ ఎన్టీఆర్-జాన్వి కపూర్-సైఫ్ అలీఖాన్-ప్రకాష్ రాజ్-అజయ్-శ్రీకాంత్-:శ్రుతి మరాఠె-కలైయరసన్-గెటప్ శీను-సుదేవ్ నాయర్-నరేన్ తదితరులు

సంగీతం: అనిరుధ్ రవిచందర్

ఛాయాగ్రహణం: రత్నవేలు

నిర్మాతలు: మిక్కిలినేని సుధాకర్- హరికృష్ణ- నందమూరి కళ్యాణ్ రామ్

రచన-దర్శకత్వం: కొరటాల శివ కొంత విరామం తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకు ఓ పెద్ద సినిమా వచ్చింది. అదే.. దేవర. 'జనతా గ్యారేజ్' తర్వాత జూనియర్ ఎన్టీఆర్-కొరటాల శివ కలయికలో తెరకెక్కిన క్రేజీ మూవీ ఇది. భారీ అంచనాల మధ్య ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం.. ఆ అంచనాలను ఏ మేర అందుకుందో చూద్దాం పదండి. కథ: బయటి ప్రపంచానికి దూరంగా.. సముద్రం ఒడ్డున ఉండే నాలుగు ఊర్లను కలిపి ఎర్ర సముద్రం అని పిలుచుకుంటారు అక్కడి జనం. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ వాళ్లు మన దేశం నుంచి కొల్లగొట్టి సముద్ర మార్గంలో తరలిస్తున్న దేశ సంపదను వారి నుంచి దోచుకుని సామాన్య జనానికి పంచడం ద్వారా ఇక్కడి వాళ్లు మంచి ప్రాచుర్యం పొందుతారు. కానీ కాల క్రమంలో సముద్రం మీద అక్రమంగా రవాణా అయ్యే వస్తువులను పట్టుకొచ్చి వాటి యజమానులకు అందించడం ఈ ఎర్రసముద్రంలో కొందరి జీవనాధారంగా మారుతుంది. ఐతే తాము చేస్తున్నది ఎంత పెద్ద తప్పిదమో కొంత ఆలస్యంగా గ్రహించిన ఈ బృంద నాయకుడు దేవర (జూనియర్ ఎన్టీఆర్).. ఇకపై ఈ పని ఆపేయాలని ఎర్రసముద్రంలో అల్టిమేటం జారీ చేస్తాడు. కానీ ఆ బృందంలోని భైరా (సైఫ్ అలీఖాన్)తో పాటు మరి కొందరికి దేవర ఆలోచన నచ్చదు. దీంతో వాళ్లు దేవరకు ఎదురెళ్తారు. ఈ క్రమంలో దేవర హఠాత్తుగా అదృశ్యమవుతాడు. దేవర ఆచూకీ కోసం భైరా.. తన మనుషులు వెతుకుతూనే ఉంటారు. మరోవైపు దేవరకు పూర్తి భిన్నమైన వ్యక్తిత్వం ఉన్న అతడి కొడుకు వర (ఎన్టీఆర్) ద్వారానే దేవర ఆచూకీ కనుగొనాలని ఎత్తుగడ వేస్తాడు భైరా. ఆ ఎత్తుగడ ఏంటి.. ఇంతకీ దేవర ఏమయ్యాడు.. భైరా పన్నాగం పారిందా.. ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

కథనం-విశ్లేషణ:

మనం ఎప్పుడూ చూసే మనుషులను.. పరిస్థితులను.. సంఘటలను.. తెర మీద చూపిస్తే ప్రేక్షకులు ఈజీగా రిలేట్ చేసుకుని ఆ సినిమాతో కనెక్ట్ అయ్యేలా చేయడం ఒక ఎత్తు. ఇది ఎన్నో ఏళ్ల నుంచి జరుగుతున్న సాధారణ క్రతువే. ఐతే దీనికి భిన్నంగా ఒక ఊహాజనిత ప్రపంచాన్ని సృష్టించి.. అందులోని మనుషులను.. పరిస్థితులను.. సంఘటనలను గమ్మత్తుగా చూపించడం ద్వారా ప్రేక్షకులకు ఒక భిన్నమైన అనుభూతిని కలిగించడం మరో ఎత్తు. ఇప్పుడు చాలా మంది ఫిలిం మేకర్స్ రెండో మార్గాన్ని సక్సెస్ మంత్రగా ఎంచుకుంటున్నారు. 'బాహుబలి', 'కేజీఎఫ్' లాంటి చిత్రాలు ఇందుకు స్ఫూర్తిగా నిలిచాయి. ఐతే నేపథ్యం ఎంత కొత్తగా అనిపించినా.. సాంకేతికంగా ఎంత మాయాజాలం చేసినా.. ఆ ప్రపంచంతో ప్రేక్షకులు ఏదో ఒక రకంగా రిలేటవడం.. అక్కడ చూపించే పాత్రలతో ఎమోషనల్ కనెక్ట్ ఏర్పడడం చాలా కీలకం. అది జరిగినపుడు ఈ కొత్త ప్రపంచం తాలూకు హంగులు ఆకర్షణగా మారి సినిమాకు మంచి ఫలితం దక్కుతుంది. కానీ ఆ ఎమోషనల్ కనెక్ట్ ఏర్పడనపుడు.. ఆ ప్రపంచం కృత్రిమంగా తయారై మొత్తం వ్యవహారమే చెడిపోతుందనడానికి 'ఆచార్య' సినిమా ఓ ఉదాహరణగా నిలిచింది. ఒకసారి ప్రయత్నించి ఫెయిలైన కొరటాల శివ.. పంతం పట్టి మళ్లీ అలాంటి ఓ కొత్త ప్రపంచాన్నే సృష్టించి ప్రేక్షకులకు భిన్నమైన అనుభూతిని పంచాలని 'దేవర'తో ట్రై చేశాడు. ఈసారి ఆయన ప్రయత్నం కొంచెం మెరుగైన ఫలితాన్నందించింది. 'దేవర'లో చూపించే మరో ప్రపంచం ప్రేక్షకులను మైమరిచిపోయేలా చేయదు. అలా అని నిరాశపరచదు. మూడు గంటల పాటు ఓ మోస్తరు వినోదంతో టైంపాస్ అయితే చేయిస్తుంది. బయటి ప్రపంచానికి దూరంగా అనగగనా ఓ ఎర్ర సముద్రం.. బ్రిటిష్ వాళ్లు కొల్లగొట్టి సముద్ర మార్గాన తరలించే దేశ సంపదను దోచుకునిపేద ప్రజలకు పంచే అక్కడి యోధులు.. కానీ కాల క్రమంలో ఓడల్లో సరకును దోచుకోవడాన్ని వృత్తిగా మార్చుకుని దొంగలుగా పేరు పడ్డ ఈ యోధుల వారసులు.. వారి మధ్య ఓ సంఘర్షణ.. అందులోంచి పుట్టుకొచ్చిన ఒక హీరో.. ఓ విలన్.. ఇలా సినిమా మొదలైన తీరు చూస్తే కొరటాల శివ కొంచెం భిన్నంగా.. భారీగా అనిపించే సెటప్ తో కథ పరంగా కసరత్తు గట్టిగానే చేసినట్లు అనిపిస్తుంది. ఈసారి కూడా 'ఆచార్య' తరహా కృత్రిమత్వపు ఛాయలు కొంత కనిపించినా.. అది శ్రుతి మించకుండా చూసుకున్నాడు కొరటాల. సముద్రం నేపథ్యంలో విజువల్స్ కొత్తగా అనిపించడం.. కథలో తరచుగా ఓ మలుపు రావడం.. ఓ పెద్ద యాక్షన్ ఘట్టం పడడం.. అనిరుధ్ ఎనర్జిటిక్ బీజీఎం సినిమాలో ప్రేక్షకుల దృష్టిమరలకుండా.. ఊపు తగ్గకుండా చూశాయి. ఐతే నేపథ్యం భిన్నంగా అనిపించినా.. కథ పరంగా వైవిధ్యం లేకపోవడం.. కథనం కూడా మామూలుగా సాగిపోవడం నిరాశ కలిగిస్తుంది. మూడు గంటల సుదీర్ఘ నిడివితో సాగిన సినిమాలో సన్నివేశాలు ఏదో అలా సాగిపోతుంటాయి తప్ప.. వారెవా అనిపించే ఎపిసోడ్లు లేకపోవడంతో 'దేవర' గ్రాఫ్ ను తగ్గిస్తుంది. జూనియర్ ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేసిన 'దేవర' సినిమాలో పెద్ద ఎన్టీఆర్ పాత్రే కథకు అత్యంత కీలకం. ఆ పాత్ర సినిమాలో కనిపించేది తక్కువ సమయమే అయినా.. దాని తాలూకు ప్రభావం సినిమా అంతా కొనసాగుతుంది. ఐతే ఆ పాత్రను ఇంకా బాగా ఎస్టాబ్లిష్ చేసి ప్రేక్షకులకు బలంగా రిజిస్టర్ చేయాల్సింది. కథ.. పాత్రలు.. మలుపుల పరంగా 'బాహుబలి' స్ఫూర్తి కనిపిస్తుంది కానీ.. ఆ సినిమాలో మాదిరి ప్రధాన పాత్రతో ప్రేక్షకులకు ఎమోషనల్ కనెక్ట్ ఏర్పరచలేకపోయాడు కొరటాల శివ. యాక్షన్ ఘట్టాలను చాలా బాగా డిజైన్ చేశారు.. చిత్రీకరణ కూడా అత్యున్నత స్థాయిలో సాగింది కానీ.. ఆ యాక్షన్ ఘట్టాలకు ముందు అవసరమైన బిల్డప్ మాత్రం సరిగా జరగలేదు. ప్రేక్షకుల్లో భావోద్వేగాలు పెరిగి.. ఇప్పుడు హీరో విజృంభించాలి అనిపించేలా సన్నివేశాలను బిల్డ్ చేసి ఉంటే.. అత్యున్నత స్థాయిలో తెరకెక్కిన యాక్షన్ ఘట్టాలు మరింత కిక్కు ఇచ్చేవి. అందరిలో ఒకడిలా ఉన్న హీరోలో ఒక పరివర్తన రావడానికి బలమైన కారణం కనిపించదు. ఆ మార్పు తర్వాత అతను ఒక నాయకుడిగా.. ప్రత్యేకమైన వ్యక్తిగా మారే క్రమాన్ని ఇంకా బలంగా చూపించాల్సింది. దేవర పాత్రకు అవసరమైన వెయిట్ ఎన్టీఆర్ తన పెర్ఫామెన్స్ తో తీసుకొచ్చినా కొరటాల తన వైపు నుంచి ఇంకా ఆ పాత్రను పుష్




చేయాల్సిందనిపిస్తుంది. దేవర గురించి అందరూ ఆహా ఓహో అని చెప్పడం.. విపరీతమైన బిల్డప్ ఇవ్వడమే తప్ప.. దృశ్యరూపంలో దాన్ని ఫీల్ కాలేం. హీరోతో స్నేహంగానే ఉంటూ తనను వెన్ను పోటు పొడిచే విలన్ వ్యవహారం ఎన్నో సినిమాల్లో చూసిందే కాబట్టి సైఫ్ అలీఖాన్ పాత్ర సాధారణంగానే అనిపిస్తుంది. కథ.. సెటప్ పరంగా 'ఆచార్య'తో పోలికలు కనిపించినప్పటికీ.. ఎక్కడా బోర్ కొట్టించకుండా సాగిపోవడం.. ఏ సన్నివేశం భరించలేని విధంగా లేకపోవడంతో ప్రేక్షకులకు టైం పాస్ అయిపోతుంది. ఎర్రసముద్రం నేపథ్యంలో కథ మొదట్లోనే ప్రేక్షకులను సినిమాలో ఇన్వాల్వ్ చేయిస్తుంది. విజువల్స్ ప్రేక్షకులను ఒక కొత్త లోకంలోకి తీసుకెళ్తాయి. యాక్షన్ ఘట్టాలు.. పాటలు.. నేపథ్య సంగీతం ప్రేక్షకులను డ్రైవ్ చేస్తాయి. ప్రథమార్ధం వరకు 'దేవర' ఏదో అలా టైంపాస్ చేయించేస్తుంది. కానీ కథ పరంగా ఏదో ఒక దశలో ఆశ్చర్యపరిచే విషయం ఉంటుందని.. వర పాత్ర రంగప్రవేశంతో కొత్త ఉత్సాహం వస్తుందని.. జాన్వి కపూర్ పాత్రలోనూ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని ఆశిస్తే.. ఇవన్నీ కాస్త నిరాశ కలిగిస్తాయి. తారక్-జాన్వి ట్రాక్ చాలా రొటీన్ గా అనిపిస్తుంది. 'చుట్టమల్లే..' పాటలో జాన్వి అందంగా కనిపించి ఆకట్టుకుంటుంది కానీ.. అంతకుమించి ఏ ప్రత్యేకతా లేదు. ద్వితీయార్ధంలో ఎర్ర సముద్రం వ్యవహారం రొటీన్ గా.. సాగతీతగా అనిపిస్తుంది. 'దేవర' కథ.. వర పాత్రకు సంబంధించిన ట్విస్టు గురించి ఆల్రెడీ సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రచారం నడిచింది. సినిమాలో దీనికి భిన్నంగా.. ఆశ్చర్యపరిచేలా ఏమీ లేకపోవడమే ట్విస్ట్. పతాక ఘట్టంలో నీటిలో సాగే యాక్షన్ సీక్వెన్స్ ఆకట్టుకుంటుంది. ఊహించదగ్గదే అయినా ట్విస్ట్ బాగానే పేలింది. 'దేవర' కోసం కొరటాల ఎంచుకున్న నేపథ్యం ఈ సినిమాకు పెద్ద ఎసెట్. దీని వల్ల సినిమాకు ఒక కొత్త లుక్ వచ్చింది. కథ పరంగా రొటీన్ అనిపించినా.. ప్రేక్షకులను ఎంగేజ్ చేసే కమర్షియల్ అంశాలకు లోటు లేదు. తారక్ కోసం.. యాక్షన్ ఘట్టాల కోసం.. సాంకేతిక హంగుల కోసం 'దేవర'పై ఓ లుక్కేయొచ్చు. పార్ట్-2 కోసం ఇచ్చిన లీడ్ చూస్తే 'బాహుబలి' ఛాయలు కనిపిస్తాయి. అయినా సరే రెండో భాగం మీద ఆసక్తి రేకెత్తించగలిగాడు కొరటాల.

నటీనటులు:

దేవరగా.. వరగా.. రెండు ఎన్టీఆర్ పెర్ఫామెన్స్ బాగుంది. ఈ రెండు క్యారెక్టర్లలో వైవిధ్యం చూపించాడు. ఆయా పాత్రలకు తగ్గట్లుగా తన గెటప్స్.. స్క్రీన్ ప్రెజెన్స్ బాగున్నాయి. కథలో కీలక సన్నివేశాల్లో తారక్ ఎమోషన్లను బాగా పలికించాడు. దేవర పాత్రలో రౌద్రాన్ని బాగా చూపించాడు. అక్కడక్కడా సాధారణంగా నడిచే సన్నివేశాలను కూడా తారక్ నిలబెట్టాడు. ఐతే ఆరంభంలో ఎగ్జైటింగ్ గా అనిపించే దేవర క్యారెక్టర్.. తర్వాత పట్టు తప్పడం నిరాశ కలిగిస్తుంది . జాన్వి కపూర్ 'చుట్టమల్లే' పాట కోసమే సినిమాలో ఉందా అనిపిస్తుంది. ఆ పాటలో తన అందచందాలు కుర్రకారును బాగా ఆకట్టుకుంటాయి. తన పాత్ర మాత్రం నామమాత్రంగా అనిపిస్తుంది. నటన పరంగా ప్రత్యేకంగా చాటుకోవడానికి సరైన సీన్లే పడలేదు. విలన్ పాత్రలో సైఫ్ అలీ ఖాన్ ఓకే అనిపించాడు. భైరగా మొదట్లో తన గెటప్ సరిగా కుదరలేదు. వయసు మళ్లాక ఆ పాత్రకు సూటయ్యాడు అనిపిస్తుంది. సింగప్పగా కథను నరేట్ చేసే పాత్రలో ప్రకాష్ రాజ్ బాగానే చేశాడు. శ్రీకాంత్ మామూలు పాత్రలోనే కనిపించాడు. దేవర భార్య పాత్రలో శ్రుతి మరాఠె తన ప్రత్యేకతను చాటుకుంది. ఆమె చూడ్డానికి బాగుంది. నటన కూడా ఆకట్టుకుంటుంది. సుదేవ్ నాయర్ నెగెటివ్ రోల్ లో ఆకట్టుకున్నాడు. మిగతా నటీనటులు ఓకే.

సాంకేతిక వర్గం:

అనిరుధ్ రవిచందర్ పాటలు.. నేపథ్య సంగీతం మంచి ఊపుతో సాగాయి. కానీ.. కొంచెం ఓల్డ్-ట్రెడిషనల్ సెటప్ లో సాగే సినిమాలో తన మ్యూజిక్ మరీ ఆధునికంగా అనిపించి సింక్ కాలేదనిపిస్తుంది. హీరో ఎలివేషన్లు.. యాక్షన్ ఘట్టాల్లో అనిరుధ్ బీజీఎం అదిరిపోయింది రత్నవేలు ఛాయాగ్రహణం సినిమాకు అతి పెద్ద ఆకర్షణ. ప్రతి సన్నివేశంలోనూ విజువల్స్ కంటికింపుగా ఉండి ఆకట్టుకుంటాయి. నిర్మాణ విలువలు ఓకే. ఆర్ట్ వర్క్ బాగుంది. విజువల్ ఎఫెక్ట్స్ ఇంకా మెరుగ్గా ఉండాల్సిందనిపిస్తుంది. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ కొరటాల శివ ఒకప్పటి సినిమాల స్థాయిలో వావ్ అనిపించలేదు. అదే సమయంలో 'ఆచార్య' తరహాలో నిరాశపరచనూ లేదు. ఆయన ఎంచుకున్న కథ.. దాని నేపథ్యం బాగున్నాయి. కథనం ఇంకా మెరుగ్గా ఉండాల్సింది. సినిమాను రెండు భాగాలుగా చేయడం వల్ల పార్ట్-1ను కొంచెం సాగదీసినట్లు అనిపిస్తుంది. పార్ట్-2 లీడ్ చూస్తే.. ఆయన 'బాహుబలి'ని ఫార్ములాను అనుసరించాడా.. ఆ సినిమా ప్రభావం తన మీద పడిందా అనిపిస్తుంది. చివరగా: దేవర.. 'కొత్త' ప్రపంచంలో 'పాత' వినోదం

రేటింగ్- 2.5/5

# క్యూట్ లుక్ లో కాక పుట్టించేలా!




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా హాట్ అప్పిరియన్స్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు బాలీవుడ్ కి వెళ్లిన నాటి నుంచి తన లో కొత్త యాంగిల్ ని బయటకు తీసింది. అక్కడ కల్చర్ కి తగ్గట్టు మూవ్ అవుతుంది. నార్త్ భామల నుంచి పోటీని తట్టుకుని మార్కెట్ లో నిలబడాలంటే ఆమాత్రం తప్పనిసరి. అలా చేయగల్గింది కాబట్టి నేడు సల్మాన్ ఖాన్ తో ఛాన్స్ అందుకుంది. స్టార్స్ చిత్రాల్లో భాగమవుతుంది. అప్పటి నుంచి సోషల్ మీడియా యాక్టివిటీని మరింత స్పీడప్ చేసింది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో ట్రెండ్ కి తెర తీస్తుంది. తాజాగా అమ్మడు క్యూట్ లుక్ ఫోటోలు కొన్ని షేర్ చేసింది. జర్నీ చేస్తూ క్యాబిన్ నుంచి ఫోటోలు పంచుకుంది. ఇందులో అమ్మడు తన మార్క్ చేష్టలతో అలరించింది. రెండు చేతుల వేళ్లను కలిపి లవ్ సింబల్ చేసింది. ముఖం నుంచి రకరకాల హావభావాలు ఒలికించింది. పెదాలకు లిప్ స్టిక్ తప్ప పెద్దగా మ్యాకప్ వేసుకోలేదు. నేచురల్ బ్యూటీతోనే కనిపిస్తుంది. అమ్మడు పాల నురుగుల సౌందర్యంతో తళతళలాడిపోతుంది. ఫోటోలన్ని క్యూట్ గా ఉన్నాయి. ప్రస్తుతం ఈ పిక్స్ అంతర్జాలంలో వైరల్ గా మారాయి. దీంతో కామెంట్ బాక్స్ లో పోస్టులు అంతే ఇంట్రెస్టింగ్. ఎవరి స్టైల్లో వారు ప్రపోజ్ చేస్తున్నారు. ఇక రష్మిక డిసెంబర్ లో - పుష్ప-2 - తో రచ్చ చేయడానికి రెడీ అవుతుంది. రిలీజ్ కి కోసం తాను కూడా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తుంది. ఈ సినిమా ప్రచారం ప్రారంభమైతన తర్వాత రష్మిక ఎలాంటి టెక్నిక్ లతో ఎంగేజ్ చేస్తుందని ఓ సెక్షన్ ఆడియన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296